జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php
సంపుటి 16 సంచిక 143 విశాఖపట్నం శక్రవారం 19 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00




## అక్కా చెల్లెమ్మల ఖాతాల్లోకి..
# 46.9 కోట్లు: జగన్




అమరావతి ప్రజాపాలన ప్రతినిధి :దేశంలో ఎక్కడా, ఎప్పుడు చూడని విధంగా.. ఏపీలో అక్కా చెల్లెమ్మలకు సొంత ఆస్తిని తమ ప్రభుత్వం సమకూర్చిందని ఒక అన్నగా.. తమ్ముడిగా ఎంతో గర్విస్తున్నానని ఏపీ సీఎం జగన్ అన్నారు. ఏపీలో పావలా వడ్డీపై ఇళ్ల నిర్మాణానికి రుణ సాయం పొందిన మహిళల ఖాతాలో వడ్డీ రీఎంబర్స్ మెంట్ నగదును విడుదల చేశారు. ఈమేరకు గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంనుంచి బటన్ నొక్కి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో 12.77 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు పావలావడ్డీ రుణాలు ఇప్పించామని, ఈదఫాలో 4.07 లక్షల మందికి వడ్డీ రీయింబర్స్ కిందరూ.46.9 కోట్లు విడుదల చేశామని సీఎం జగన్ వివరించారు. ప్రతిప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు..

**దేశ చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా..**

గతంలో సుమారు 5.43 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు రూ.54 కోట్ల పైబడి ఇచ్చామని, పావలా వడ్డీకేరూ.35 వేల మేరకు రుణాలను ఇస్తున్నామని వివరించారు. దేశ చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా 31,19,000 ఇళ్ల స్థలాలు అక్క చెల్లెమ్మలకు ఇచ్చామని, అందులో ఇప్పటికే 22లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. ఒక్కొక్క ఇంటికి రూ. 2.7 లక్షలు ఖర్చు అవుతుందని, మౌలిక సదుపాయాలకు మరో రూ.1 లక్ష ఖర్చు అవుతోందన్నారు. ఇళ్ల నిర్మాణంకోసం, ఇసుక, ఇనుము, సిమ్మెంటు, ఇతర మెటీరియల్ ను ఉచితంగా ఇస్తున్నామని సీఎం వివరించారు. .ఇంటి నిర్మాణ సామగ్రిపై కనీసంగా రూ.40వేలు సమకూరేలా మంచి జరిగేలాచూస్తున్నామని విశధీకరించారు. . ఒక్కో ఇంటి స్థలం విలువ జిల్లాను బట్టిప్రాంతాన్ని బట్టి రూ.2.5 లక్షల నుంచి రూ. 15 లక్షలవరకూ ఉంటుందని, అన్ని కలిపితే.. దాదాపు ప్రతి అక్కచెల్లెమ్మకు రూ.5 లక్షల నుంచి రూ.–20 లక్షల వరకూ ఒక ఆస్తినిఅక్కచెల్లెమ్మలకు ఇవ్వగలిగామన్నారు. ఈ అవకాశాన్ని తనకు దేవుడు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ మంచి కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం" అని జగన్ తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ
# మరో నూతనాధ్యాయనం..



విజయవాడ: రాష్ట్రంలో బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ముఖ్యమంత్రి వై ఎస్ జగనమెహన్ రెడ్డి దార్శనికతతో, దేశ చరిత్రలో ఆంధ్ర రాష్ట్రం మరో నూతనాధ్యాయాన్ని లిఖించిందని



రాష్ట్ర రెవిన్యూ మంత్రివ ధర్మాన ప్రసాద రావు అన్నారు. గురువారం అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఆయన నివాళులార్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ప్రపంచంలోనే అతి పొడవైనటువంటి స్టీల్, ఇతడి లోహాలతో తయారుచేయడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ఐదు సంవత్సరాల క్రితం రాష్ట్ర ముఖ్య మంత్రి తన పాదయాత్రలో రాష్ట్ర ప్రజలకు మాట ఇవ్వడం జరిగిందని, ఆ మాట మేరకు విజయవాడ నది ఒడ్డున ఈ విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఆవిష్కరించే కార్యక్రమం శుక్రవారం జరుగుతుందన్నారు. ఈ విగ్రహం భౌతికంగా కనిపించేటటువంటిది కాదని, దేశ ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భారతదేశాన్ని సరైన మార్గంలో నడిపించడానికి విధానాలను, చట్టాన్ని, రాజ్యాంగాన్ని తయారు చేసినటువంటి మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు.ఆ కాలంలో సమాజాన్ని ముందుకు నడిపించడానికి రామాయణాన్ని, భారతాన్ని ప్రామాణికంగా తీసుకునేవారు.. కానీ ఆధునిక భారతదేశాన్ని నడిపించడానికి అంబేద్కర్ రాజ్యాంగాన్ని ప్రామాణికంగా తీసుకుంటున్నామని తెలిపారు. 75 సంవత్సరాలు పూర్తయినా చెక్కుచెదరని భారత రాజ్యాంగాన్ని అధ్యయనం చేసి సమాజాన్ని స్థితిని కనుక్కొని అవసరమైనటువంటి వెసులు బాట్లను కల్పించి రాజ్యాంగాన్ని రచించినటువంటి మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు . శుక్రవారం విజయవాడ జరగబోయే ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు హాజరై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## ప్రజాధనాన్ని కొల్లగొట్టడమే బిజెపి పాలసీ : రాహుల్ గాంధీ




గువహటి : ప్రజాధనాన్ని కొల్లగొట్టి విద్వేషాలను వ్యాప్తి చేయడమే బిజెపి, దాని సైద్ధాంతిక గురువైన ఆర్ఎస్ఎస్ల పాలసీ అని కాంగ్రెస్ నేత రాహుల్గాంధీ దుయ్యబట్టారు. ఈ నెల 14 నుండి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర గురువారం నాగాలాండ్ నుండి అస్సోంలోకి ప్రవేశించింది. శివసాగర్ జిల్లాలోని హాలోవేటింగ్ వద్ద పార్టీ కార్యకర్తలనుద్దేశించి రాహుల్ ప్రసంగించారు. దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం అస్సోంలోనే పనిచేస్తోందని అన్నారు. రాష్ట్రంలోని పలు సమస్యలను ఈ యాత్రలో లేవనెత్తుతామని చెప్పారు.యాత్రను ప్రారంభించిన మణిపూర్ గురించి ప్రస్తావిస్తూ.. గతేడాది మే 3 నుండి రాష్ట్రంలో అంతర్యుద్ధ పరిస్థితి నెలకొందని అన్నారు. రెండు జాతుల మధ్య ఘర్షణలతో రాష్ట్రం విడిపోయినా, ప్రధాని మోడీ పర్యటించలేదు. నాగాలాండ్లో తొమ్మిదేళ్ల క్రితం నాగా రాజకీయ సమస్య పరిష్కరించేందుకు ఒక ఒప్పందంపై సంతకం చేశారని, కానీ ఇప్పటివరకు అమలు కాలేదని అన్నారు. ఆ ఒప్పందం ఏమైందని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు.యాత్రల వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదన్న బిజెపి ప్రకటనను ఖండిస్తూ.. భారత్ జోడో యాత్ర దేశంలో రాజకీయ కథనాలను మార్చిందని సమాధానమిచ్చారు. బిజెపి,ఆర్ఎస్ఎస్లు విద్వేషాలను వ్యాప్తి చేస్తూ.. ఒక కమ్యూనిటీ మరో కమ్యూనిటీపై యుద్ధం చేసే పరిస్థితులు కల్పిస్తున్నాయని మండిపడ్డారు. వాటిపని ప్రజాధనాన్ని కొల్లగొట్టడం, దేశాన్ని దోచుకోవడమేనని ధ్వజమెత్తారు.

## పూర్ టు రిచ్ కాన్సెప్ట్ని ఆవిష్కరించిన చంద్రబాబు..



గుడివాడ: ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కృష్ణా జిల్లా నిమ్మకూరులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరి పర్యటించారు. ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు నివాళులు అర్పించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే.. పేదరిక నిర్మూలన కోసం టీడీపీ మినీ మేనిఫెస్టోలో పెట్టిన 'పూర్ టు రిచ్' కాన్సెప్ట్ని ఆయన ఆవిష్కరించారు. అలాగే.. ఆ దాని లక్ష్యాలను కూడా వివరించారు. ఈ కాన్సెప్ట్లో భాగంగా.. పైలట్ ప్రాజెక్టు కింద నిమ్మకూరు, నారావారిపల్లె గ్రామాలను ఎంపిక చేసినట్టు చెప్పారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నిమ్మకూరు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మాటిచ్చారు. నిమ్మకూరు గ్రామంలో 1800 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని.. అయితే 80 మంది మాత్రమే వ్యవసాయం చేస్తున్నారని, చాలామంది వలస వెళ్లారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామం నుంచి పారిశ్రామికవేత్తలు వస్తున్నారని.. వాళ్లందరూ గ్రామంలోని కుటుంబాలను బాగు చేసే బాధ్యత తీసుకోవాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను ఆదుకోవడానికి చేయూత అందించాలని, ఆదాయాన్ని రెట్టింపు చేసే మార్గాలను అన్వేషించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనన్న ఆయన.. అందరి ఆలోచనలను తీసుకొని ముందుకు సాగుదామని చెప్పారు. పేదవాళ్లకు సాయం చేయడమే నిజమైన రాజకీయమని ఎన్టీఆర్ చాటి చెప్పారన్నారు.



# నవంబర్ 15 న వికసిత భారత్ సంకల్ప యాత్ర కు శ్రీకారం చుట్టనున్న ప్రధాని నరేంద్ర మోడీ...



విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి ):దేశ ప్రజల శ్రేయస్సుతోనే సుసంపన్న భారతదేశం సాధ్యమనే దూరదృష్టితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజా శ్రేయస్సునే ధ్యేయంగా వారి అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోంది. ఈ పథకాల పరిపూర్ణ సద్వియోగం ద్వారా ప్రజాభివృద్ధితో పాటు దేశాభివృద్ధి ముడిపడి వుందని యోచించారు. అలాగే అమలవుతున్న ప్రతిష్టాత్మక పథకాల ప్రయోజనాలు నిర్దేశిత లబ్ధిదారులకు లభించినప్పుడే వాటి అమలు సంతృప్తికర స్థాయికి చేరుతాయని అందుకు ప్రజలలో ఈ పథకాలపై విస్తృత అవగాహన అవశ్యకతను గ్రహించి ప్రధాని నరేంద్ర మోదీ జన జాతీయ దివస్-2023 నవంబర్ 15న జార్ఖండ్ లోని ఖుంటి నుంచి "వికసిత భారత్ సంకల్ప యాత్రకు శ్రీకారం చుట్టారు.కేంద్ర రాష్ట్రాల సమిష్టి సహాకార సమన్వయంతో దేశంలోని ప్రతి ఊరు, గ్రామం, మారుమూల ప్రాంతాలకు ప్రచార రథాలను తరలిస్తూ ప్రజలందరికీ కేంద్ర ప్రాయోజిత సంక్షేమ పథకాలైన ఉజ్వల యోజనతో మహిళలకు పొగరహిత వంట గది ద్వారా ఆరోగ్యకర జీవనం, ఆయుష్మాన్ భారత్ ద్వారా లబ్ధిదారులకు దేశంలో ఎక్కడైన ఐదు లక్షల రూపాయలు వరకు ఉచిత వైద్యసదుపాయం, ఇంటి వద్దకే కుళాయిల ద్వారా రక్షిత త్రాగునీటిని అందిస్తున్న జల్ జీవన్ మిషన్, రైతులకు వ్యవసాయ పెట్టుబడి సాయం అందిస్తున్న పీఎం కిసాన్, వీధి వ్యాపారులకు ఆర్థిక సహాయం చేస్తున్న పీఎం స్వానిధి, ఇళ్లు లేని వారికి సొంత ఇంటికలను నెరవేరుస్తున్న పీఎం ఆవాస్ యోజన, పోషకాహార లోపాల నుంచి మహిళలను కాపాడుతున్న పోషన్ అభియాన్, తల్లి బిడ్డలకు సరక్షణ కల్పిస్తున్న పీఎం మాతృవందన యోజన, దేశంలోని 80 కోట్ల మంది ప్రజలకు ఆహార భద్రత భరోసానిస్తున్నప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన వంటి పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహనను కల్పిస్తూ వాటిని సద్వియోగం చేసుకుని ప్రజలు సాధించిన పురోగతిని లఘుచిత్రాల తో ప్రదర్శనలను నిర్వహిస్తున్నారు. ఈ వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో సంక్షేమ పథకాల శిబిరాలను ఏర్పాటు చేసి ఇప్పటివరకు ఎటువంటి పథకాలలో చేరని అర్హులు నమోదు చేసుకునే సౌకర్యాలను కల్పించి వారికి తక్షణమే ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. దీంతో పాటుగా నేటి అధునిక సాంకేతిక ప్రపంచంలో డ్రోన్లు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నా యి. అటువంటి డ్రోన్లను వ్యవసా యంలో ఎలా ఉపయోగించుకోవాలి అనే అంశాలను కేంద్ర పౌర, విమానయాన మంత్రిత్వ శాఖ ద్వారా గుర్తింపు పొందిన సంస్థల ప్రతినిధులచే పంటలకు ఎరువులు వేయడం, పోషకాలను జల్లడం, క్రిమిసంహారకాలను పిచికారి చేయడంవంటి విధానాలను ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా రైతులకు తెలియజేస్తున్నారు. ఈ సంకల్ప యాత్ర కార్యక్రమాల్లో ప్రధాన మంత్రి పలుమార్లు లబ్ధిదారులతో సంభాషిస్తూ వారి జీవితాలలో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన మార్పులను వారి మాటల్లోనే ప్రజలకు తెలియపరుస్తారు. లబ్ధిదారులు వివరించే విషయాలు 2047 నాటికిశతాబ్ది స్వాతంత్ర్య ఉత్సవాలకు సిద్ధమవుతున్న మనకు వికసిత భారత్ సాక్షాత్కార సంకేతాలుగా పరిగణించవచ్చు. రెండు నెలలుగా దేశ వ్యాప్తంగా వియజ పథంలో నడుస్తున్న వికసిత భారత్ సంకల్ప యాత్ర ఇప్పటికి 15 కోట్ల మంది ప్రజలకు చేరువైంది. లక్ష గ్రామ పంచాయితీలు ఆయుష్మామన్ భారత్ పథకాన్ని నూరు శాతం పొందాయి. నాలుగు కోట్లకు పైగాప్రజలు ప్రాథమిక వైద్య సేవలను ఉపయోగించుకున్నారు. 11 కోట్ల మంది ప్రజలు 2047 నాటికి భారత్ అభివృద్ధి సాధనకు వారి భాగస్వామ్యన్ని అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. మై భారత్ యాప్ లో 38 లక్షల మంది వారి పేర్లను నమోదు చేసుకున్నారు. 17 వేల గ్రామాలకు బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా గుర్తింపు నొందాయి. హర్ ఘర్ జల్ పథకం 79 వేల గ్రామాలకు చేరింది. అలాగే 25 కోట్లమంది ప్రజలు పేదరికం నుంచి విముక్తి పొందారన్న నివేదికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు యావత్తు దేశం కాంక్షిస్తున్న 2047 "హమారి సంకల్ప్ వికసిత భారత్ దిశగా కోనసాగుతుంది.



చంద్ర రాజు కూనపరెడ్డి

## తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక నందమూరి తారకరామారావు



కారంపూడి... జనవరి18 ప్రజాపాలన... ప్రతినిధి... మండలం లోని ఇనపరాజుపల్లి గ్రామంలో జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి 28 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.అన్న గారి విగ్రహానికి పూలమాల లు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పంగులూరు అంజయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెలలో చెరగని ముద్ర వేసుకున్న మహనీయుడు అని కొనియాడారు. పేద బడుగు బలహీనర్గాలకు అండగా నిలిచి వారి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారు అని అన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తి తో ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త టీడీపీ గెలుపుకోసం పని చేయాలని కోరారు.పేదలకు పులిహోర పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ,మాజీ మండల అధ్యక్షులు బోల్నెడి శ్రీనివాసరావు,చప్పిడి రాము,నాయకులు గమిడి పూర్ణయ్య,బత్తుల హరి,పున్నయ్య,లింగాల శ్రీను,గుర్రపుసాల శ్రీనివాసరావు, జీనుగు నాగరాజు,చల్లా కొండలు,చల్లా సుబ్బయ్య,అద్దంకి శ్రీనివాస్,జనపాటి శ్రీనివాసరావు ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన చొరవతో అద్వాన్నంగా ఉన్న అంగన్వాడీ ముందు గోతులు పూడిక



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలంలోని ధర్మవరం గ్రామంలో గల నెంబర్ అంగన్వాడీ సెంటర్ నందు చెత్తా, చెదారములతో ,గోతులు పడి మురికినీటితో పందులు దోమలు నిల్వ ఉండి అంగన్ వాడి సెంటర్ మురికి కూపంగా మారినది,ఆ విషయాన్ని చుట్టు పక్కల వారు గ్రామ పంచాయతీ దృష్టికి,కొవ్వూరు మండల జనసేన అధ్యక్షులు సుంకర సత్తిబాబు,గ్రామ జనసేన అధ్యక్షులు కమిడి శ్రీనుబాబు ల దృష్టికి తీసుకురాగా వారు గ్రామ పంచాయతీ కార్యదర్శి కి విన్నవించారు,అయినా ఫలితం సూన్యం చుట్టుపక్కల ప్రజల వారి ఇబ్బంది చూడలేక జనసేన చొరవతో అద్వాన్నంగా ఉన్న అంగన్వాడీ ముందు గోతులను కమిడి శ్రీనుబాబు, సుంకర సత్తిబాబుల సొంత ఖర్చులతో గోతులు పూడ్చి ఆ ప్రదేశం శుభ్రపరిచారు,గ్రామ ప్రజలు వీరి కి కృతజ్ఞతలు తెలిపారు,సత్తిబాబు మాట్లాడుతూ జనసేన పార్టీ లో పనిచేసే ప్రతి కార్యకర్త గ్రామంలో ఎక్కడ సమస్యలు ఉంటే అక్కడకు వెళ్లి వాటిని పరిష్కరిస్తారని అన్నారు

## చంద్రబాబు సభకు భారీగా తరలిన గుడ్లవల్లేరు టిడిపి శ్రేణులు



గుడివాడ : గురువారం జరిగిన " రా కదలిరా " తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సభకు గుడ్లవల్లేరు మండలం నుండి పార్టీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి నేతృత్వంలో తెలుగు దేశం శ్రేణులు భారీగా తరలివెళ్ళాయి. మండలంలోని గ్రామాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలాంకృతం చేసి ఘన నివాళులు అర్పించిన నాయకులు, కార్యకర్తలు జెండాలు చేతపట్టి చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి వెనిగండ్ల కు జై అంటూ నినాదాలిస్తూ ఆటోలు, ట్రాక్టర్లలో వేలాదిగా తరలివెళ్ళారు. దీంతో చంద్రబాబు సభతో పార్టీకి గతవైభవం మళ్ళీ రాబోతోందని, చంద్రబాబు-వెనిగండ్ల విజయానికి అహరహారం శ్రమిస్తామని ప్రతినబూనారు. పార్టీ ప్రముఖులు వల్లభనేని వెంకట్రావు, జంగం మోహనరావు, అడుసుమిల్లి రమ్మోహనరావు, కొడాలి రామరాజు, శాయన ప్రసాద్, వల్లభనేని సుబ్బారావు, వల్లభనేని నాని, పొట్లూరి రవి, చాపరాల బాలాజీ, వీరమాచనేని శివ, పోలవరపు వెంకట్రావు, కాగిత కృష్ణారావు, చాపరాల రాజా, పులి ప్రసాద్, కళ్యానపు నవాబు, బాసా రాంబాబు, శీరం రమేష్, పెన్నేరు రమేష్, శాఖమూరి దుర్గాప్రసాద్, బొప్పన శివ, తోట మల్లికార్జునరావు, వల్లభనేని రంగబాబు, మురాల నరేష్, జనసేన నాయకులు బుల్లా కింగ్ తదితరులు నేతృత్వం వహించారు.

## ఉదయపూర్ లో నిర్వహించిన కల్చరల్ క్రాఫ్ట్ రిసోర్స్ సెంటర్ కు గుంటూరు జిల్లా నుంచి హాజరైన పద్మకోటి



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: నల్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన స్కూల్ అసిస్టెంట్ పద్మకోటి కల్చరల్ అండ్ ఆర్ట్ రీసెర్చ్ సెంటర్ ఉదయపూర్ నందు నిర్వహించిన పదిరోజుల వర్క్ షాప్ కు గుంటూరు జిల్లా నుంచి హాజరవ్వడం జరిగింది. మన రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఎనిమిది మంది ఉపాధ్యాయ బృందం హాజరవ్వగా వారిలో పద్మకోటి ఒకరు. ఈ వర్క్ షాప్ లో విద్యార్థులకు వివిధ రకాల సబ్జెక్టులో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ను కల్చర్ను సమ్మేళనం చేస్తూ విద్యా బోధన ఏ విధంగా చేయాలో తెలియజేయడం జరిగిందని పద్మకోటి తెలిపారు. భారతదేశంలోని 14 రాష్ట్రాల నుండి 97 మంది ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారని, అన్ని రాష్ట్రాల కల్చర్ను ఇక్కడ ప్రదర్శించడం జరిగిందని ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎడ్యుకేషన్ టూర్ సిసిఆర్టి ఉదయపూర్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని ఆమె తెలిపారు. అక్కడ నేర్పించిన విషయాలను పాఠశాల లో అమలుపరుస్తామని మరియు సిసిఆర్టి ఉదయపూర్ వారు పాఠశాలకు అందించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కిట్టును ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధిస్తానని తెలియజేశారు. ఈ శిక్షణకు హాజరవ్వటం చాలా ఆనందదాయకమని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా పద్మకోటిని గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి శైలజ, ప్రధానోపాధ్యాయురాలు జ్ఞాన ప్రసూన, డెమొక్రటిక్ పి ఆర్ టి యు గుంటూరు జిల్లా అధ్యక్షులు జువ్వా జ్ఞానేశ్వర రావు మరి వివిధ సంఘాల నాయకులు ఈ సందర్భంగా పద్మకోటిని అభినందించడం జరిగింది.

## 10 వ సారి రక్తదానం చేసిన మహంకాళి పవన్



జగ్గయ్యపేట జనవరి 18 ప్రజ్ఞా పాలన ప్రతినిధి హై దరాబాద్ లోని స్టార్ హాస్పిటల్స్ లో గుండె ఆపరేషన్ కోసం మహిళకి రక్తం అవసరమైంది.జగ్గయ్యపేట బ్ల డ్ డోనార్స్ ద్వారా సమాచారం తెలుసుకున్న అన్న పూర్ణా సేవా సమితి,ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యు డు మహంకాళి పవన్ వెంటనే వెళ్లి 10 వ సారి రక్తదా నం చేసి మానవత్వం చాటుకున్నారు.కొందరు రక్తదా నం చేస్తే ఏమన్నా అవుతుందో అని అనుమానాలు చేస్తారు.అయితే అది నిజం కాదని రక్తదానం చేస్తే మరింత ఆరోగ్యంగా ఉంటామని,అందరూ రక్తదానం చేయటానికి ముందుకు రావాలని తెలిపారు. దాతల కోసం గోనుగుంట్ల ధనుంజయ,కాకరపర్తి సోమేశ్వర రావు,బెల్లకొండ గోపి,మోటమర్రి లక్ష్మీ శ్రీ ,చిలుకూరి కా ర్తీక్ తదితరులు ప్రయత్నం చేశారు.

## ఎన్టీఆర్ కు మాధవనాయుడు నివాళులు



నరసాపురం, జనవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి సందర్భంగా గురువారం నరసాపురం మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు స్థానిక రాయపేటలోని తన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని, కీర్తిని నలుదిశలా వ్యాపింప చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలలోనే ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి బడుగు బలహీన వర్గాల వారికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని మాధవ నాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## సమ్మెబాట పట్టిన సత్యసాయి కార్మికులు



గోకవరం ప్రజాపాలన జనవరి 18: తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి ఈ ఈ ఆఫీసు నందు సమ్మె బాట పట్టిన సత్య సాయి కార్మికులు పురుషోత్తపట్నం స్కీం శ్రీ సత్య సాయి డ్రింకింగ్ వాటర్ కార్మికులు మెట్ట ప్రాంతాలు కలుపుకొని ఐదు మండలాలు కలుపుకొని లో 70 మంది 17 సంవత్సరాలుగా పనిచేయడం జరుగుతుంది గతంలో ఏం న్ సి కంపెనీ చేసిన 12 కోట్ల ప్రాజెక్టు చిన్న చిన్న కాంట్రాక్టర్లకు ఇవ్వడం ఇప్పటి వరకు కొనసాగించిన పి యాఫ్ అండ్ ఈ యస్ ఐ బడ్జెట్ మార్చి 2023 వరకు చెల్లించి అప్పటి నుంచి ఈ యస్ ఐ అండ్ బడ్జెట్లో లేవు అని తప్పించుకునే పరిస్థితి ఏర్పడుతుంది వి బి శ్రీనివాస్ 5 నెలలు, టి వి వి సత్యనారాయణ గారు 5 నెలలు జీతాలు ఇవ్వ వలసి ఉన్న పండగ పూట కూడా జీతాలు అందక పస్తులు వున్న మని కార్మికులు బాధను వ్యక్తం చేశారు కాబట్టి కాంటాక్ట్ వ్యవస్థ ను రద్దుచేసి ఆప్కాస్ లో చేర్చడం వల్ల నెల నెల జీతాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు

## గోపవరం అట్లూరు మండలాలకు సంబంధించిన వ్యవసాయ అధికారులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం

**నాగరాజా సహాయ వ్యవసాయ సంచాలకులు బద్వేల్**



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి:గురువారం బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్ సిద్ధవటం గోపవరం అట్లురు మండలాలకు సంబంధించిన రైతు భరోసా కేంద్ర సహాయకులు మరియు మండల వ్యవసాయ అధికారులకు ఒక్క రోజు శిక్షణ స్థానిక అర్బన్ రైతు భరోసా కేంద్రం,బద్వేల్ నందు నిర్వహించడం జరిగింది.పంటకోత ప్రయోగాలు, ఉత్తమ యాజమాన్య పద్ధతులు,పలు పంటల విధానం, సున్న వడ్డి పంట రుణాలు, ప్రకృతి వ్యవసాయ విధానాలు,జీవ నియంత్రణ పద్ధతులు, పోలంబ డి, రైతు భరోసా కేంద్ర ముల ద్వారా ఎరువుల పంపిణీ, నాణ్యత పరీక్ష,ఈ పంట నమోదు ప్రక్రియ, ఈ కే వైసి, రికార్డ్స్ నిర్వహణ, చిరు ధాన్యాలు సాగు విస్తీర్ణం పెంపు, సివిల్ సప్లైస్ శాఖ ద్వారా జొన్నల సేకరణ, సమీకృత సమాచార కేంద్రం, రైతు భరోసా మాస పత్రికలు పంపిణీ వంటి అంశాలపై సమగ్రంగా చర్చించ డం జరిగింది.ప్రస్తుత రబీ సీజన్లో పంటల సాగు, వివిధ రకాల పురుగులు, తెగుళ్లు, సస్య రక్షణ చర్యలు గురించి క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది.

## కృష్ణంరాజు సతీమణితో బండారు భేటీ



మొగల్తూరు, జనవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రముఖ సినీనటుడు, దివంగత కేంద్ర మాజీ మంత్రి రెబల్ స్టార్ కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి గురువారం మొగల్తూరులోని తమ స్వగృహానికి చేరుకున్న సందర్భంగా ఆమెను కృష్ణంరాజు శిష్యుడు, నరసాపురం మాజీ శాససభ్యులు బండారు మాధవనాయుడు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారు నియోజక వర్గంలో కృష్ణంరాజు కుటుంబ సభ్యులు చేపట్టనున్న సేవా కార్యక్రమాలు, నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో మాధవ నాయుడు వెంట పలువురు తెలుగు దేశం పార్టీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్పర్సన్ మండవ వరలక్ష్మి కుటుంబ సభ్యు లను పరామర్శించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు అరుణ్ కుమార్



నందిగామ జనవరి 18 ప్రజా పాలన ప్రతినిధి మున్సి పల్ చైర్ పర్సన్ మండవ వరలక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారంమధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు ఆమె భౌతికకాయాన్ని స్థానిక ఎ మ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు ఎమ్మెల్సీ అ రుణ్ కుమార్ ఆమె భౌతిక కాయాన్ని దర్శించి ఆమె కు నివాళి అర్పించారు అనంతరం వారి కుటుంబ స భ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి ధై ర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతిని ధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట జనవరి 18 ప్రజా పాలన ప్రతినిధి నం దమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భం గా జగ్గయ్యపేట పట్టణంలో మాజీ శాసనసభ్యులు శ్రీ రాం రాజగోపాల్ తాతయ్య నివాసం వద్ద నుండి ఎ న్టీఆర్ సర్కిల్ వరకు స్థానిక తెలుగుదేశం పార్టీ నేతల తో కలిసి భారీ ర్యాలీతో బయలుదేరి ఎన్టీఆర్ సర్కిల్ వద్ద అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనం తరం పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొం దుతున్న పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారుఈ సంద ర్భంగా తాతయ్య మాట్లాడుతూ అసలుసిసలైన ప్ర జానాయకుడు ఎన్టీఆర్. ఆంధ్ర ప్రదేశ్ లో, సమకాలి కుల్లో ఆయనంతటి ప్రజానాయకుడు మరొకరు లేర న్నారు.పట్టుదలకూ, క్రమశిక్షణకు మారుపేరైన వ్యక్తి ఎన్టీ రామారావు అన్నారు.తెలుగుజాతికీ, తెలుగు భాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆ ర్.అన్నారుస్త్రీలకు ఆస్తిలో వాటా ఉండాలని చట్టం తె చ్చిన ఘనత అన్న నందమూరి తారక రామారావుది అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ, మండల, పట్టణ, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పా ల్గొన్నారు.

## కోర్టు తీర్పులను వక్రీకరించడం తగదు



భీమవరం, జనవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి) : అత్యుత్తమ న్యాయస్థానాల న్యాయమూర్తుల తీర్పులను వక్రీకరించడం తగదని రాజ్యసభ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు. కోర్టు తీర్పులను కొన్ని పత్రికలు, టీవీ ఛానల్స్ వక్రీకరించి దిగజారుడు వార్తలను ప్రచారం చేస్తున్నాయని ఆమె మండిపడ్డారు. చంద్రబాబుపై పెట్టిన స్కిల్ కేసులో నేటి వరకు 5 పైసల అవినీతిని, కనీస ఆధారాలను కూడా సిఐడి నిరూపించలేక పోయిందని గతంలో జగన్ తల్లి దండ్రులు కూడా చంద్రబాబుపై తప్పుడు కేసులు వేసి నిరూపించలేక పోయారని ఆమె విమర్శించారు. కోర్టు తీర్పులను వక్రీకరిస్తూ ప్రకటనలు చేస్తున్న ఏఏజి పొన్నవోలు వ్యాఖ్యలు ఆయన అవివేకానికి నిదర్శనం మన్నారు. కోడి కత్తి కేసులో జగన్ ఐదేళ్లుగా కోర్టులకు హాజరు కాకుండా దళిత యువకుడు శ్రీనివాసరావును జైల్లో మగ్గ పెడుతున్నారని 32 కేసులలో 3,500 వాయిదాలను జగన్ ఎలా పొందగలిగారని ఆమె ప్రశ్నించారు. 2004 లో ఇల్లు అమ్ముకునే పరిస్థితిలో ఉన్న జగన్ సంపద 4 లక్షల కోట్లకు ఎలా ఎగబాకిందని ఇలాంటి ముఖ్యమంత్రి ప్రపంచంలో ఎక్కడా లేరని అబద్ధాలు, హత్యలు, అరాచకాలు, ఆర్థిక కుంభకోణాలు, వ్యవస్థల మేనేజ్మెంట్లలో జగన్ మించినవారు లేరని సీతారామలక్ష్మి విమర్శించారు.

## డోకిపర్రులో ఆడుదాం ఆంధ్రా క్రికెట్ పోటీలు

గుడ్లవల్లేరు ప్రజాపాలన : గుడ్లవల్లేరు మండలములోని 17 గ్రామ సచివాలయముల పరిధిలోని క్రికెట్ జట్లు డోకిపర్రు జిల్లా పరిషత్ హైస్కులు గ్రౌండ్స్ లో పోటీలు జరిగినవి. రాష్ట్ర ప్రభుత్వం యువతలో ఉత్తేజాన్ని నింపుటకు వారిలో దాగిఉన్న ఆటలను వెలికి తియ్యడానికి వారిని ప్రోత్సహించి మంచి ఆటగాళ్ళు గా తీర్చి దిద్దడానికి, జాతీయ స్టాయిక్రీడా కారులుగా ఎదగడానికి ఘనంగా ప్రారంభించిన "ఆడుదాం – ఆంధ్రా " క్రికెట్ పోటీలను ఎంపిపి కొడాలి సురేష్ ప్రారంభించారు.. స్దానిక గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్ , ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు ఎక్కువగా పాల్గొని క్రికెట్ పోటీలను అలరించారు. ఇన్ చార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ వి. దిలీప్ కుమార్ , మండల తహశీల్దారు శ్రీ అబ్దుల్ రెహమాన్ మస్తాన్, ఎం.జి.ఎన్.ఆర్.జి.యస్. సిబ్బంది, వెలుగు సిబ్బంది. ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదదర్శులు , సిబ్బంది, వాలంటీర్లు పర్యవేక్షించారు. ప్రతి గ్రామ సచివాలయంలో చేపట్టిన ఆటలలో ఇరు జట్లు పోటీ పడగా, విజేతలుగా నిలిచిన 17 సచివాలయాల జట్లు పోటీపడుతున్నాయి. యువతను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఓ మంచి పథకం చేపట్టినందుకు యువత సంతోషం వ్యక్తం చేసింది.

## ఎమ్మెల్యే ఆచూకీ చూపాలంటు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అంగన్వాడీలు



మైదుకూరు ప్రజా పాలన ప్రతినిధి: అంగన్వాడి జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా 38,రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు సమ్మె నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే, మైదుకూరు ప్రాజెక్ట్ దువ్వూరు ప్రాజెక్ట్ పరిధిలో దాదాపు 1000మంది 38,రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న ఈ ప్రాంతపు ఎమ్మెల్యే రఘురాం రెడ్డి గారు కనీసం ఒక్కసారైనా అంగన్వాడీల మొర ఆలకించడానికి రాకపోవడానికి నిరసిస్తూ మాఎమ్మెల్యే ఎక్కడున్నాడో ఆచూకీ చూపాలంటూ మైదుకూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గారికి ఫిర్యాదు చేశారు, ఈ సందర్భంగా సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి జి.శివకుమార్ ఏఐటీయూసీ నియోజకవర్గం నాయకులు.శ్రీరాములు శివరామ్, యూనియన్ నాయకురాళ్ళు ధనలక్ష్మి భారతి,చెన్నమ్మ,లక్ష్మి,అనురాధ, మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగ లక్ష6,000 మంది జిల్లాలో 6000 మందికి పైబడి నియోజకవర్గంలో దాదాపు 1,000మంది 38 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారని సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల ప్రయత్నాలు చేసినప్పటికీ మొక్కవోని ధైర్యంతో తమ డిమాండ్ల కోసం అత్యంత న్యాయబద్ధంగా అంగన్వాడీలు సమ్మె నిర్వహిస్తున్నారని తెలిపారు, ఇన్ని రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న ఈ ప్రాంతపు ఎమ్మెల్యే కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని తమ దగ్గరికి వచ్చి తమ కష్టాలను వినే పరిస్థితి కూడా లేదని ఎమ్మెల్యే ఇంటికి స్వయంగా అంగన్వాడీలు వెళితే కనీసం అటు వైపు కూడా రాలేదని,పోలీసులద్వార అక్కడినుండి పంపించివేశారని 38 రోజులుగా పదుల సార్లు మైదుకూరుకు వచ్చిన ఎమ్మెల్యే గారికి అంగన్వాడీల ఆక్రందన విడిపించకపోవడం ఆశ్చర్యంగా ఉందని ఇంతమంది మహిళలు ప్రతిరోజు రోడ్డు మీదికి వచ్చి ఆందోళన చేస్తుంటే కనీసం పరామర్శించడానికి కూడా ఎమ్మెల్యే రాకపోవడం దురదృష్టకరమని అందుకోసమే 38 రోజులుగా ఎమ్మెల్యే గారు అందుబాటులో లేకపోవడంతో ఆయన ఎక్కడున్నాడో ఆచూకీ చూపాలంటు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని వారు తెలిపారు, సమస్యల పరిష్కారం కోసం నిన్నటి నుండి విజయవాడ ధర్నా చౌక్ నందు ఆమరణ నిరాహార దీక్షలకు 15 మంది యూనియన్ రాష్ట్ర నాయకులు సిద్ధపడ్డారని,ఇప్పటికైనాప్రభుత్వం స్పందించి వేతనాలు పెంచేనిర్ణయం చేయాలని వారుడిమాండ్ చేశారు,దీక్షల్లో కూర్చున్న వారికి ఏదైనాజరిగితే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు, ఈకార్యకార్యక్రమంలో గురవయ్య,వ్యవసాయకార్మిక సంఘంనాయకులు.రాయప్పా,సహాయకార్యదర్శి అజయ్ కుమార్,రాజ, రమాదేవి,రామతులసి,అంజనాదేవి,మంజుల, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం



నరసాపురం, జనవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి కార్యక్రమాలను నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడులు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్థానిక స్టీమర్ రోడ్డు సెంటర్లోని నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహన్ నాయుడులు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని పరిరక్షించి తెలుగు ప్రజల పౌరుషాన్ని ఢిల్లీ వరకు చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఆయన మన నుంచి భౌతికంగా దూరమైనా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళుగా భావించి తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలలలోనే అధికారం చేపట్టి బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందించిన ఘనత అన్న ఎన్టీఆర్ కే దక్కుతుందని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, వాతాడి ఉమా మహేశ్వరరావు, మొగల్తూరు మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కొల్లు పెద్దిరాజు, పెద్ద సంఖ్యలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## అవినీతిలో కూరుకుపోయిన చంద్రబాబు: ప్రభుత్వ విప్ గ్రంధి



భీమవరం, జనవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి) : సుప్రీంకోర్టులో చంద్రబాబుకు చెంపదెబ్బ తగిలిందని, ఆయన అవినీతి అక్రమాలలో కూరుకుపోయారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 29వ వార్డులో కోటి 72 లక్షల నిధులతో నిర్మించిన అభివృద్ధి పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ముందుగా 31లక్షల 50 వేల నిధులతో సంజీవయ్య నగర్ కెనాల్ రోడ్ వెంబడి నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం 66 లక్షల 20 వేల రూపాయల తో ప్రకాష్ నగర్లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును, 76 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సంజీవయ్య నగర్లో సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు చేసిన అవినీతి అక్రమాలపై చట్టపరంగా కేసులు నమోదుచేసి అరెస్టుచేసి జైలుకు పంపించడం జరిగిందని ఆసమయం లో చంద్రబాబు చేసిన అవినీతి అక్రమాలకు మద్దతుగా కంచాలు గరిటెలు పట్టుకుని నిరాహారదీక్షలు చేసిన టిడిపి నాయకులు ప్రజలకు కచ్చితంగా సమాధానం చెప్పాలని అన్నారు. తన అరెస్టు అక్రమమని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపుతో తనపై కేసులు పెట్టారని సానుభూతి పొందడానికి ప్రయత్నించిన చంద్రబాబుకు సుప్రీంకోర్టు తీర్పు చెంపదెబ్బ లాంటిదని ఆయన అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు కాబట్టే సుప్రీంకోర్టు ఆవిధంగా తీర్పునిచ్చిందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టు విషయంలో గవర్నరును సంప్రదించకుండానే అరెస్టు చేశారని ఆయన న్యాయవాదులు వాదిస్తున్నారు తప్ప ఎప్పుడూ చంద్రబాబు అవినీతికి పాల్పడలేదని చెప్పలేదని దీనినిబట్టి చూస్తే ఆయన అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని స్పష్టంగా ప్రజలు గుర్తించారని అన్నారు. భీమవరం పట్టణాన్ని వేగవంతంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. అమృత పైపులైనును వంద పడకల ఏరియా ఆసుపత్రి వరకు పొడిగించడం జరిగిందన్నారు. భీమవరం నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని, యనమదుర్రు డ్రైనుపై నిర్మించిన వంతెనలకు అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి 36 కోట్ల నిధులను మంజూరు చేయించడంతో పాటు వచ్చే నెల రెండో తేదీ వరకు టెండర్ ప్రక్రియ జరుగుతుందన్నారు. అవగాహన, జ్ఞానంలేని కొంతమంది వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కోటిపల్లి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, మేడిది జాన్సన్, గాదిరాజు సుబ్రహ్మణ్య రాజు, కామన నాగేశ్వర రావు పిప్పళ్ళ నాని, ఎలకల ధర్మారావు, నాగిడి జయలక్ష్మి, కొప్పర్తి వీర రాఘవులు, చిన్నమిల్లి వెంకటరాయుడు, వంకా చందు, తలారి హనుమంతరావు, ఉయ్యూరి వెంకన్న, బొర్రా వాసు, ముద్దే రామభద్ర గౌడ్, ముత్యాల బుజ్జి, గంటా సుందర్ కుమార్, కొట్టి కుటుంబరావు, పాలపర్తి జోనా, కంది గట్ల ఎడ్వర్డ్, చల్లబోయిన సూర్య ప్రకాష్, నడింపల్లి అశోక్ వర్మ, గాదిరాజు రామరాజు, నందమూరి ఆంజనేయులు, తాళ్లూరు చంటి, కోయ శ్రీరామమూర్తి, పూజారి రంగరాజు, ఎడ్ల పుష్ప, ఉయ్యూరు శ్రీనివాస్ తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## గడపగడపకు -మన ప్రభుత్వంకార్యక్రమంలో మొం డితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల జనవరి 18 ప్రజా పాలన ప్రతినిధి: మండ లంలోని "గండేపల్లి" గ్రామంలో గడపగడపకు –మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథ కాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండి తోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృ ద్ధి రెండు కళ్ళుగా పాలన సాగుతుందన్నారు. ప్రభు త్వ పాఠశాలలు, ప్రభుత్వ వైద్యశాలలు కార్పొరేట్ స్థా యిలో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. చంద్రబా బు నాయుడు విశ్వసనీయత లేని వ్యక్తి అనిఅధికా రం కోసం 100 రకాల హామీలు ఇచ్చి.. అధికారం రా గానే ప్రజలను మోసం చేసేందుకు 1000 రకాల కుట్ర లు చేస్తాడని దుయ్యబట్టారు. ప్రజలకు మంచి చేసేం దుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అ న్ని విధాలుగా కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవి ధంగా సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి వైయస్ జగన్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి నేరు గా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే సంక్షేమ పథకాల లబ్ధి (డబ్బు) జమ అయ్యేలా తద్వారా వారి జీవితా ల్లో వెలుగులు నింపేలా పనిచేస్తున్నారని చెప్పారు. ప్రజల ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి అండగా ఉండి ఆదరించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థా నిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలం టీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి వాసవి క్లబ్ 2024 కార్యవర్గ కమిటీ ఎన్నిక




కారంపూడి...జనవరి18...ప్రజాపాలన... ప్రతినిధి.... పట్టణము లోని 2024 వాసవి క్లబ్ అధ్యక్షునిగా కర్నాటి నరసింహారావు, ప్రధాన కార్యదర్శిగా ఆతుకూరి భాస్కర్, ట్రెజరర్ గా వెచ్చ మహేష్ ను నియమిస్తూ జిల్లా గవర్నర్ కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం, కార్యదర్శి తవ్వా నాగమల్లేశ్వరరావు, అడిషనల్ వైస్ గవర్నర్ భవిరిశెట్టి రామారావు, చిలకలూరిపేట ఫ్యామిలీస్ క్లబ్ అధ్యక్షులు దామిశెట్టి నాగేంద్రరావు, క్లబ్ మాజీ సెక్రటరీ కర్నాటి ప్రకాష్ చేతుల మీదుగా ఇంటర్నేషనల్ కు నియామక పత్రాలు పంపిచ్చుటకు పూర్తి చేసి జిల్లా గవర్నర్ కు అందజేశారు వీరిని ఎన్నుకున్నందుకు పలు ఆర్యవైశ్య సంఘాలు అభినందనలు తెలియజేశారు.

## వాసవి సేవా సమితి సేవా రత్న అవార్డు గ్రహీత వెచ్చ వరలక్ష్మణరావు



పట్టణంలోని వెచ్చ వరలక్ష్మణ రావు ఆఫీసులో గురువారం వాసవి సేవా సమితి వ్యవస్థాపకులు చితిరాల గురు పెద్దన్న అధ్యక్షతన సిల్వర్ జూబ్లీ కమిటీ చైర్మన్ ఇమ్మడిశెట్టి గోవర్ధన్ రావు సేవారత్న అవార్డు గ్రహీత వెచ్చ వరలక్ష్మి రావు కు అవార్డు అందచేసి ఘనంగా సన్మానించారు. చీఫ్ ఆర్గనైజర్ మునగ శ్రీనివాసరావు కోశాధికారి ఐవిల్ రామకృష్ణారావు లగువరపు శ్రీనివాసరావు సేవారత్న అవార్డు గ్రహీత వెచ్చ వరలక్ష్మణరావు కు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండలం వాసవి సేవా సమితి అధ్యక్షులు గుండా గోపికృష్ణ ప్రధాన కార్యదర్శి పోలూరి శ్రీనివాసరావు కోశాధికారి తుమ్మేపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు



కారంపూడి... జనవరి18.. .ప్రజాపాలన... ప్రతినిది .:పట్టణంలోని ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ వద్ద నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా మాచర్ల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ అని తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని పెంచిన వ్యక్తి మరియు బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేసిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ కొనియాడారు.అనంతరం పులిహోర పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 19, జనవరి 2024

# వల విసురుతున్న కృత్రిమమేధ

ఒక కొత్త యంత్రమో పరికరమో రంగ ప్రవేశం చేసినపుడు దాని మంచీ చెడుల గురించి సమాజంలో చర్చ జరగడం సహజం. ఇటీవల ప్రాచుర్యంలోనికి వచ్చిన కృత్రిమ మేధ ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) మీద అలాంటి చర్చ ఒకటి ప్రపంచవ్యాప్తంగా సాగుతోంది. తాము సేకరించి ప్రచురించిన సమాచార భాండాగారాన్ని 'చాట్ జిపిటి' తదితర ఏఐ వేదికల ప్రమోటర్లయిన ఓపెన్ ఏఐ, మైక్రోసాఫ్ట్ సంస్థలు తమ అనుమతి లేకుండా వినియోగించుకుంటున్నాయని విఖ్యాత మీడియా సంస్థ 'న్యూయార్క్ టైమ్స్' ఆరోపించింది. నష్టపరిహారంగా ఆ సంస్థలు తమకు భారీ మూల్యం చెల్లించాలని ఆ పత్రిక కోర్టులో దావా వేసింది. 'న్యూయార్క్ టైమ్స్' కేసు సాంకేతిక అభివృద్ధికి సంబంధించి అనేక పాత అంశాలతోపాటు కొన్ని కొత్త అంశాలనూ చర్చా వేదిక మీదికి తెచ్చింది. ఏది మేధో సంపత్తి హక్కు అవుతుంది, ఏది కాదు? అనేవి చట్టానికీ, ఆర్థిక రంగానికీ సంబంధించిన అంశాలు. 1995లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఏర్పడినప్పుడు వాణిజ్య సంబంధిత మేధో సంపత్తి హక్కుల మీద (ట్రిప్స్) సుదీర్ఘ చర్చ జరిగింది. ఆ చట్టాలే ఇప్పుడు అమల్లో వున్నాయి. అవే కృత్రిమ మేధకు కూడ వర్తిస్తాయి. కృత్రిమ మేధ చాలా పనులు చేస్తుంది. మనం రోజుల కొద్దీ కసరత్తు చేసే పనుల్ని సెకన్లలో చేసి పడేస్తుంది. అదీ ఇదని కాదు ఏదైనా చేసేస్తుంది. మన గర్ల్ ఫ్రెండ్ పెయింటింగ్‌ని లియోనార్డో డావిన్సీ 'మోనాలిసా' పెయింటింగ్‌లా వేయమంటే వేసేస్తుంది. కాన్సెప్ట్, పాత్రలు, సన్నివేశాలూ ఇచ్చి ఒక స్క్రిప్టు రాయమంటే రాసేస్తుంది. ఎస్.ఎస్. రాజమౌళీ, స్పీల్‌బర్గ్ పాటించే చట్రంలో రాయమన్నా రాసేస్తుంది. బాయ్‌ఫ్రెండ్‌గా, గర్ల్‌ఫ్రెండ్‌గా ఎలా ఉండమన్నా అలా ఉంటుంది. కావాలంటే సెక్స్ కూడ చేస్తుంది. నమ్మకం కుదరకపోతే 2013 నాటి స్పైక్ జోన్జ్ సినిమా 'హర్' చూడండి. అయితే, కృత్రిమ మేధ కొన్ని పనులు చేయదు. లియోనార్డో డావిన్సీ 'మోనాలిసా' పెయింటింగ్‌ను యథాతథంగా నకలు చేసేయమంటే చేయదు. 1963 నవంబరు 22న అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెన్నడీ హత్యకు గురైన సందర్భంలో న్యూయార్క్ టైమ్స్ రిపోర్టును చూపించు అని అడిగితే చాట్ జిపిటి చూపదు. అలా చేయడం చట్ట విరుద్ధం అని కూడా యూజర్‌ను హెచ్చరిస్తుంది. అంతగా మీకు కావాలంటే ఆ రిపోర్టు సారాంశాన్ని చెపుతానంటుంది. ఏ నవల గురించి అడిగినా వెంటనే సారాంశాన్ని చెప్పేస్తుంది. అంతేగానీ, ఆ నవల కాపీ కావాలంటే ఇవ్వదు. అంచేత ఏఐని చట్టపరంగా తప్పు పట్టాల్సింది ఇక్కడ కాదు. దాన్ని ఎక్కడ తప్పు పట్టాలో ఇప్పుడు చూద్దాం. దానికన్నా ముందు మనిషికీ యంత్రాలకూ ఉన్న అనుబంధాన్ని ఓసారి గుర్తుకు తెచ్చుకుందాం. సృష్టిలో ప్రతి జీవి తన సంతతిని సృష్టిస్తుంది. తన సంతతి మనుగడ కోసం ఆహారాన్ని సేకరించి పెడుతుంది. మనిషి అంతటితో ఊరుకోడుబీ సహజసిద్ధంగా ఆహారం దొరక్కపోతే తన సంతతి జీవికను కాపాడడానికి తనే ఆహారాన్ని ఉత్పత్తి చేస్తాడు. దాని కోసం అనేక పనిముట్లను పరికరాల్ని సృష్టిస్తాడు. 'మన అవసరమే సిసలైన సృష్టికర్త' అన్నాడు గ్రీకు తత్వవేత్త ప్లేటో క్రీస్తు పూర్వం నాలుగవ శతాబ్దంలో. 'అవసరమే ఆవిష్కరణలకు తల్లి'గా ఈ మాట స్థిరపడిపోయింది. 18వ శతాబ్దపు స్కాటిష్ ఆర్థిక శాస్త్రవేత్త ఆడమ్ స్మిత్ ఇంకో అడుగు ముందుకేసి 'పనిముట్లు తయారు చేసే జీవి మనిషి' అన్నాడు. కొత్త యంత్రాలు ప్రవేశించినపుడు ఆయా వృత్తుల్లో సాంప్రదాయికంగా ఉంటున్నవారికి తప్పక ఇబ్బంది కలుగుతుంది. గ్రామాల్లోనికి ట్రాక్టర్లతోపాటు దున్నడానికీ, ఊడ్పులు పంటకోతలకు మెషీన్లు ప్రవేశించినపుడు రైతు కూలీలు ఉపాధిని కోల్పోతారు. ఆ సమయంలో వారికి భవిష్యత్తు అంధకారంగా కనిపిస్తుంది. దానికి పరిష్కారం ట్రాక్టర్లను, ఆధునిక వ్యవసాయ యంత్రాలను అడ్డుకోవడం కాదు. పాత ఉపాధిని కోల్పోతున్నవారికి కొత్త ఉపాధుల్లో ఉచిత శిక్షణ ఇవ్వాలి. లేకుంటే, పునరావాసం కల్పించాలి. అయితే, ఇదంతా తాత్కాలికమే. క్రమంగా కొత్త టెక్నాలజీలో కొత్త ఉపాధి కలుగుతుంది. కంప్యూటర్లను ప్రవేశపెడుతున్న కొత్తలో 'ఆఫీసుల యాంత్రీకరణ నశించాలి' అంటూ ఉద్యోగులు నినాదాలు చేసేవారు. ఇప్పుడు ఆఫీసుల్లోనే కాదు ఇంట్లోనూ కంప్యూటర్లు వచ్చేశాయి. పిల్లల్ని బుజ్జగించడానికి చేతిలో ట్యాబ్‌లు పెడుతున్నారు. ఇటీవలి కాలంలో ఐటీ రంగంలోనే ఉపాధి అవకాశాలు ఎక్కువగా పెరిగాయి. ఐటీ అంటే సాఫ్ట్‌వేర్ విభాగం ఒక్కటే కాదు సెల్‌ఫోన్ రిపేరు కూడ అందులో భాగమే. ఈ పరిణామాల్ని మనం 1980ల ఆరంభంలో ఊహించలేదు. మళ్ళీ ఇప్పుడు కృత్రిమ మేధను చూసి అదే రకం భయం! ఏఐతో మానజాతి అంతరించిపోతుందనే వరకు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నవారూ ఉన్నారు. అంతగా భయపడాల్సిన అవసరంలేదు. కొంతకాలం కొన్ని నిర్మాణపరమైన సర్దుబాట్లు వుంటాయి. అంతే. కార్పొరేట్లు నిరంతరం తమ యంత్రాలను ఆధునీకరించుకుంటూ, ఉత్పత్తిని పెంచుకుంటూ, మార్కెట్‌ను విస్తరించుకుంటూ, ఫ్యాక్టరీలో తయారైన సరుకును ఎప్పటికప్పుడు అమ్ముకుంటూ వుండాలి. అమ్మలేకపోతే, కార్పొరేట్లకు లాభాలు రాకపోగా పెట్టిన పెట్టుబడి కూడ తిరిగిరాదు. ఉత్పత్తిని అమ్మితీరాలనే నియమం వుంది కనుక పెద్ద సంఖ్యలో కొనుగోలుదారుల్ని, విస్తారమైన మార్కెట్‌ను కూడ కార్పొరేట్లే సృష్టించుకుంటూ వుంటారు. అప్పటి వరకు మానవ మనుగడకు ముప్పు వుండదు. మనకున్న జ్ఞానం మొత్తంగా మనది కాదని మనకు చాలా స్పష్టంగా తెలుసు. అనేక మూలాల నుంచి మన మెదడులోనికి ముడి సమాచారం కుప్పలు తెప్పలుగా వచ్చి చేరుతుంటుంది. దాన్ని మన మెదడు రసాయన ప్రక్రియ ద్వారా వడగట్టి ఒక అవగాహనగా మార్చుతుంటుంది. అప్పటి నుంచి అది మన జ్ఞానంగా చెలామణీ అయిపోతుంటుంది. ఇది శరీరధర్మం. సరిగ్గా ఈ ప్రక్రియకు నకలుగానే ఆధునిక కంప్యూటర్లు ఆవిర్భవించాయి. కంప్యూటర్లు ముడి సమాచారాన్ని ప్రాసెస్ చేసి సంస్కరించి సమాచారంగా మారుస్తాయి. ఇక్కడ సమాచారం అంటే సంస్కరింపబడిన, సూక్ష్మీకరింపబడిన ముడి సమాచారంగా భావించాలి. సమాచారమే దాని అంతిమ ఉత్పత్తి కనుక దాన్ని సమాచార సాంకేతికత అంటాం. చాలామంది టెకీలకు కూడ కంప్యూటర్ టెక్నాలజీని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) అని ఎందుకు అంటారో తెలీదు. అయితే ఇక్కడో కీలకమైన ప్రక్రియ ఒకటి జరుగుతుంటుంది. బయటి నుండి వచ్చిన ముడి సమాచారాన్ని మెదడు ఒక అవగాహనగా మార్చే సమయంలో ఆ మనిషి సామాజిక ఉనికి కీలక పాత్ర పోషిస్తుంది. 'మనుషుల ఉనికిని నిర్ణయించేది వారి చైతన్యం కాదుబీ తద్విరుద్ధంగా, మనుషుల సామాజిక ఉనికి వారి చైతన్యాన్ని నిర్ణయిస్తుంది' అన్నాడు కార్ల్ మార్క్స్.

సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor. prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన
దినపత్రికలో ప్రచురించబడును

# జనస్మృతిలో చిరస్మరణీయుడు

పవిత్ర భారత దేశం ప్రపంచ దేశాలకు భిన్నమైనది. ఏ దేశంలోలేని విచిత్రమైన వర్ణ కులవ్యవస్థ ఇక్కడ పుట్టి, అది భారతీయుల మధ్య మాత్రమే కులాలుగా వ్రేళ్ళూనుకుంది, క్రమంగా కులానికి మతం కూడా తోడై, క్రమంగా హిదూత్వం పేరిట, బ్రాహ్మణీయ సనాతన ధర్మంగా విదేశాల్లోనూ వినూత్నంగా విస్తరిస్తోంది.అది భారతీయ వివక్షతల రూపం మార్చుకుంటూ, తమ అంతర్గత అంతరాలను, నిరాటంకంగా విస్తరింప జేస్తోంది.ఈ సామజిక విభజన రేఖలు చెరపటానికి బుద్ధుడు, ప్రజాకవి వేమన, సంత్ రవిదాస్ వంటి ఎందరో సంస్కర్తలు, మానవతావాదులు జన్మించి, తమ జీవితాలను త్యాగం చేశారు, ఆధునిక భారత నిర్మాణంలో, మార్పుకోసం కులాల కతీతంగా తొలి అడుగులు వేశారు. ఇందులో ముఖ్యంగా, అంటరాని కులంలో పుట్టి, ఆజాతి కోసమే కాకుండా, భారత దేశానికి కూడా తన సేవలందించారు డా. భీంరావ్ రాంజీ అంబేద్కర్.దేశంలోని ప్రతి వ్యక్తి బాబా సాహెబ్ వారి సేవల గురించి, కొంత తెలుసుకోగలిగేలా ఈ సమాచారం అందిస్తున్నాను.. డా. బి. ఆర్. అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 తేదీన అప్పటి మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లోని మౌ కంటోన్మెంట్‌లో (ఇప్పటి మహారాష్ట్రలో, రత్నగిరి జిల్లా, అంబావాడే గ్రామం ) జన్మించాడు. తండ్రి రామ్‌జీ మొలాజీ సక్పాల్ , సైన్యంలో సుబేదార్, తల్లి భీమా బాయి, బాబాసాహెబ్ వివాహం 1906 లో రమాబాయితో జరిగింది, 1907 మెట్రిక్యులేషన్లో ఉత్తీర్ణుడయ్యాడు. అలాగే బొంబాయి విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ తీసుకున్న మొదటి అంటరానివారు అయ్యారు. బాల్యం నుండే కులం వివక్షతలు ఎదుర్కొన్నాడు. అనేక అవమానాలకు గురైనాడు, అదే పట్టుదల గా ఉన్నత చదువుల కోసం శ్రమించాడు. ఈక్రమంలో గైక్వాడ్ మహారాజు ద్వారా డాక్టర్ అంబేద్కర్ చదువుకోవడానికి కొలంబియా విశ్వవిద్యాలయం న్యూయార్క్ వెళ్లారు, అలాగే బారిస్టర్‌గా చదువుకోవడానికి 11 నవంబర్ 1917 లండన్ కు వెళ్లారు, బరోడా మహారాజు ఆస్థానంలో డాక్టర్. అంబేద్కర్‌ను మిలిటరీ సెక్రటరీ పోస్టు స్థానంలో ఉంచారు. అక్కడ తనకు జరిగిన అవమానాలతో మనస్థాపం చెంది, డాక్టర్ అంబేద్కర్ .. ఈ అంటరాని సమాజం కష్టాలను అంతం చేసే వరకు నేను ప్రశాంతంగా కూర్చోను అని తీర్మానం చేశారు.డాక్టర్ అంబేద్కర్ మూక్ నాయక్ అనే పత్రికను తీసుకొచ్చారు, 1923 లో న్యాయవాదిగా ముంబై హైకోర్టు నుండి విధులు ప్రారంభించారు అంబేద్కర్ తన అనుచరులకు "విద్యావంతులుగా ఉండండి, పోరాడండి, సంఘటితంగా ఉండండి" అని సందేశం ఇచ్చారు,బాబాసాహెబ్ 1928 లో 'లా కాలేజీ ' ప్రొఫెసర్‌గా చేరారు. ముంబైలోని సైమన్ కమిషన్‌లో 1928 లో సభ్యుడయ్యాడు. మహర్ జీతాల బిల్లును 14 మార్చి 1929 న సభలో ప్రవేశపెట్టారు, కాలారామ్ దేవాలయంలో అస్పృశ్యుల ప్రవేశం కోసం 03 మార్చి



1930 న ఉద్యమం జరిగింది, పూనా ఒప్పందం డాక్టర్ అంబేద్కర్ మరియు మహాత్మా గాంధీల మధ్య జరిగింది. పూనా ఒప్పందాన్ని 1932 లో చేసుకున్నారు, రౌండ్ టేబుల్ సమావేశానికి డాక్టర్ అంబేద్కర్‌కు 6 ఆగష్టు 1930 ఆహ్వానం వచ్చింది.అంబేద్కర్ ప్రభుత్వ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్‌గా1935 అక్టోబర్ 13 న నియమించబడ్డారు. ''నేను విద్యావంతులచే మోసపోయాను, వీరు గుమస్తాల గుంపుగా తయారయ్యారన్నాడు, బాబాసాహెబ్ ఈ మాటలు 18 మార్చి 1956 లో ఆగ్రాలో చెప్పి కంటనీరు పెట్టుకున్నాడు. బాబాసాహెబ్ తన అనుచరులకు "నేను ఈ కార్వాను ను చాలా కష్టంతో ఇక్కడికి వరకూ తీసుకొచ్చాను! మీరు చేతనైతే దానిని ముందుకు తీసుకెళ్లండి, లేకపోతే, దాన్ని వెనక్కి వెళ్లనివ్వవద్దు, వున్నచోటే ఉంచండి.." అని చెప్పారు. స్వతంత్ర భారతదేశపు కొత్త రాజ్యాంగాన్ని డాక్టర్..అంబేద్కర్ 2 సంవత్సరాలు 11 నెలల 18 రోజులు సమయంలో అహర్నిశలు శ్రమించి వ్రాసారు, హిందూమతంలో వున్న కుల వ్యవస్థ, వివక్షల కారణంగా విజయదశమి రోజు 14 అక్టోబర్ 1956న దీక్షాభూమి, నాగపూర్ లో సుమారు 10 లక్షల మందితో బౌద్ధమతాన్ని స్వీకరించారు. హిందూ మతాన్ని వదలి పెట్టాడు, విదేశీ మతాలైన ఇస్లాం, క్రైస్తవంలో తాను చేరనన్నాడు, అందుకే భారతీయ బౌద్ధంలో చేరాడు, ఓటు విలువ చెబుతూ 'మీరు రాజు కావడానికి, రాణి కడుపున పుట్టనవసరం లేదు, మీ ఓటు కావాలి" అన్నాడు. అందరికీ ఓటు హక్కు కల్పించాడు, రాజ్యాంగం ద్వారా ఎన్నో సాంఘిక సంస్కరణలు, నూతన చట్టాలు ప్రవేశ పెట్టారు, కులమతాల కతీతంగా ప్రాథమిక హక్కులు, సెక్యూలర్ వ్యవస్థను రూపొందించారు.అందుకే దేశంలో ఏ సంక్షోభం, ఆపద ఎదురైనా రాజ్యాంగం ద్వారా వాటికి పరిష్కారం, రక్షణ లభిస్తోంది. ''నాడు భారత ప్రభుత్వం ప్రపంచంలో "నాలెడ్జ్ సింబల్" బాబాసాహెబ్‌కు భారతరత్న పురస్కారంతో గౌరవించారు. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక 125 అడుగుల డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహంతో పాటు స్మృతి వనం" 19-01-2024 న విజయవాడ లో ప్రారంభించటం హర్షణీయం.డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, అందరం ఆ బాటలో ఆచరణలో నడవాలి. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి, నినాదాలు చేసి , ఆశయాలు వర్ధిల్లాలి అంటూ, పోరాడతాం అని పిడికిలి బిగిస్తే సరిపోదు, ఆత్మ గౌరవం, హక్కుల సాధన కోసం ఉద్యమించాలి. అలాగే దళితులు బౌద్ధమతాన్ని స్వీకరించకుండా, కేవలం మనువాదం పేరుతో హిందూమతాన్ని మాత్రమే వ్యతిరేకిస్తూ, తాను వద్దనుకున్న విదేశీ మతాల్లో మనం ఉంటే, అది అంబేద్కర్ మతవిధానం, ఆశయం కాదని కూడా అంబేద్కర్ వాదులుగా పరిశీలన చేసుకోవాలి. శాస్త్రీయత, హేతువాదం, సామాజిక, వాస్తవికత, సకలజన సమాన మానవ ధర్మం అంటే ఏమిటో అర్థం చేసుకోవాలి. కులనిర్మూలన జరగాలి అంటే, కులాంతర వివాహాలు జరగాలి అనేది అప్పటి సామాజిక స్థితి గనుక డా.. అంబేద్కర్ ప్రతిపాదన చేశాడు. కానీ మారిన పరిస్థితుల్లో, అంటే ముందుగా చదువుకున్న అస్పృశ్య స్వజాతి కులాల, ఉపకులాల వారి, మధ్య కూడా పెళ్లిళ్లు జరగాలి. కేవలం ఉన్నతవర్గాల వారే కింది కులాల వారితో పెళ్లిళ్లు చేసుకోవటం మాత్రమే మార్పుకు పరిష్కారం అనటం సరికాదని, మేధావులు గ్రహించాలి. మొదట కిందికులాల వారు కూడా ఐక్యత, సమైక్యత ఉద్యమ శక్తిగా మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఈదేశంలో 'స్వజాతులలోని అఖరు మనిషి' వరకూ అన్నింట్లోనూ సమాన భాగస్వామ్యం, సమవాటా దక్కేలాగా ప్రయత్నం జరగాలి.

పాలకులు చేయాల్సింది :

రాజ్యాంగ పరిరక్షణ, బిరాజ్యాంగబద్ధ పరిపాలన, బిఎస్సి ఎస్టీల సంరక్షణ, సంక్షేమం, అభివృద్ధితో ఆదర్శవంతమైన వ్యవస్థ నిర్మాణం. అపుడే బాబాసాహెబ్ అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రామ్, ఫూలే, పెరియార్, ఎస్.ఆర్.శంకరన్ ల ఆశయాలు, కలలు ఫలిస్తాయి.ఈరోజు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో రాజ్యాంగ నిర్మాత డా..బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఆవిష్కరణ సందర్బంగా, వారి స్ఫూర్తికి అక్షరాభి నందనలు.

"డా.భీమ్ రావు రాంజీ అంబేద్కర్" ఈ దేశానికి వాస్తుశిల్పిగా, రాజ్యాంగ నిర్మాతగా జనస్మృతిలో చిరస్మరణీయుడు


**నేడు అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవం సందర్భంగా..**



దాసన్నగారి కృష్ణమూర్తి
అనంతపురము

# తస్మాత్.. జాగ్రత్త

ఆరోగ్యమే మహాభాగ్యం. ఆ ఆరోగ్యాన్ని కాపాడటంలో యాంటిబయాటిక్స్ కీలక పాత్ర పోషిస్తాయి. కానీ, వాటినే మితిమీరి వాడితే, విషగుళికలుగా మారుతాయి. మనుషుల ప్రాణాలు తీస్తాయి. 'అతి సర్వత్ర వర్జయేత్..' అంటారే. అలా గన్నమాట! అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం, అవగాహన లోపం కారణంగా ఏడాదికి ఏడాది వీటి విచ్చలవిడి వినియోగం దేశంలో పెరుగుతూనే ఉంది. దశాబ్దకాలంలో 30శాతం వినియోగం పెరిగినట్టు 2021లో విడుదలైన ప్రపంచ యాంటిబయాటిక్స్ నివేదిక నిర్ధారించింది. ఫలితంగా ఔషధాలను నిరోధించే శక్తి పెరిగిన బ్యాక్టీరియా సోకి (యాంటి మైక్రోబియల్ రెసిస్టెన్స్-ఎఎంఆర్) 2019లో దేశ వ్యాప్తంగా 2,97,000 మంది మరణించారు. మరో 10,42,500 మంది ఎఎంఆర్ సంబంధిత కారణాలతో మృతి చెందారు. ఆ తరువాత సంవత్సరాల్లో కూడా ఈ మరణాల సంఖ్య పెరుగుతూనే ఉంది. నిపుణుల అంచనా ప్రకారం యాంటి మైక్రో బియల్ రెసిస్టెన్స్ కారణంగా 2050 నాటికి ఏటా కోటి మంది మరణిస్తారని అంచనా! మిగిలిన అన్ని కారణాలతో మం ణించేవారి అందరి సంఖ్యను కలుపుకున్నా ఎఎంఆర్ మరణాల కన్నా తక్కువగానే ఉంటాయని భావిస్తున్నారు. యాంటిబయాటిక్స్ దుష్ప్రభావం దేశంపై ఏ స్థాయిలో ఉందో, భవిష్యత్తులో ఏ స్థాయిలో ఉండబోతోందో అర్థం చేసు కోవడానికి ఈ గణాంకాలే




చాలు! అయినా, కరోనా సమయంలో అజిత్రో మైసిన్‌ను ఇష్టం వచ్చినట్లు వాడేసిన దేశాల్లో మన దేశమూ ఒకటి! 2019లో ది లాన్సెట్ రీజినల్ హెల్త్ సౌత్, ఈస్ట్ ఆసియా ప్రచురించిన అధ్యయన నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యధికంగా యాంటిబయాటిక్స్ వాడే దేశాల్లో మన దేశానిదే మొదటి స్థానం. ప్రాణాలను కాపాడే ఈ మందులను సరైన పద్ధతుల్లో వాడకపోవడంలో కూడా మనవే అగ్రస్థానంలో ఉన్నాం. వినియోగంలోనే కాదు. ఉత్పత్తిలో కూడా మన దేశానిది మొదటి స్థానమే. డాక్టర్ చిట్టీ కూడా లేకుండా ఎక్కడబడితే అక్కడ యాంటిబయాటిక్స్‌ను విక్రయించే దేశాల జాబితాలోనూ మన దేశం అగ్రస్థానంలో నిలిచింది. మందుల షాపుల్లోనే కాకుండా సూపర్‌బజార్లలో, కొన్ని చోట్ల చిల్లర దుకాణాల్లో కూడా ఇవి లభిస్తుండటం పట్ల సర్వే బృందం విస్మయం వ్యక్తం చేసింది. ఈ తరహా అమ్మకాల్లో ఒక రాష్ట్రానికి మరో రాష్ట్రానికి వ్యత్యాసం ఉన్నప్పటికీ అన్ని రాష్ట్రాల్లోనూ సరైన పద్ధతుల్లో వీటి వినియోగం జరగడం లేదని నివేదిక పేర్కొంది. 2021 నవంబర్ నుండి ఏప్రిల్ 2022 వరకు నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సిడిసి) దేశ వ్యాప్తంగా 15 రాష్ట్రాల్లోనూ, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని వివిధ ఆస్పత్రుల్లో నిర్వహించిన సర్వేలో దేశవ్యాప్తంగా 55శాతం మంది రోగులకు వ్యాధి నివారణకు కాకుండా. కేవలం ముం దుజాగ్రత్త చర్యగా యాంటిబయాటిక్స్‌ను ఇస్తున్నట్లు తేలింది. సర్వే నిర్వహించిన 20 ఆసుపత్రుల్లో పదమూడింటిలో 70 శాతం మంది రోగులకు కనీసం ఒక్క యాంటిబయాటిక్ అయినా వాడుతున్నారు. యాంటిబయాటిక్స్‌ను ఎక్కువగా వాడటం వల్ల బ్యాక్టీరియాలు జన్యుపరిణామం చెంది, మందులను తట్టుకునే శక్తిని పొందు తా యి. దీంతో శక్తివంతమైన యాం టిబ యాటిక్స్ వాడాల్సి వస్తుంది. చివరకు వా టిలో కొన్ని ఏ మందులకు లొంగకుండా మనుషుల్ని చంపే శక్తిని కూడా పొం దుతాయి. వీటిని 'సూపర్ బగ్స్' అని పిలు స్తున్నారు. ఈ తరహా 'సూపర్ బగ్స్' బారిన పడుతున్న వారి సంఖ్య కూడా మన దేశం లో గణనీయంగానే ఉంది. సాధా రణంగా ఐసి యుల్లో చికిత్స పొందే ప్రతి పది మంది రోగుల్లో నలుగురికి ఔషధ నిరోధక బ్యాక్టీరియా సోకి ఉంటుందని అంచనా!

# నాలుగు పార్టీలు... రెండు కుటుంబాలు...

విజయవాడ, జనవరి 18, ప్రజాపాలన ప్రతినిధి :ఆంధ్ర ప్రదేశ్ ఎలక్షన్స్ మొత్తం రెండు కుటుంబాల చుట్టూనే నడుస్తున్నాయి. ఇంకా చెప్పాలంటే రెండు జాతీయ పార్టీలు..రెండు ప్రాంతీయ పార్టీల పగ్గాలు కేవలం రెండు కుటుంబాల చేతిలోనే ఉండడం బహుశా ఏపీలో ఎన్నడూ చూడని రాజకీయ దృశ్యం. ఏపీ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన జూఖీ వారసుడిని నేనే అంటూ కాంగ్రెస్ హై కమాండ్ ను ధిక్కరించి మరీ సొంత పార్టీతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి ఏపీ సీఎం జగన్. 151 అసెంబ్లీ సీట్లతో తిరుగులేని మెజార్టీ తో 2019 ఎన్నికల్లో గెలిచి సీఎం అయిపోయారు. ఇప్పుడు వై నాట్ 175 అంటూ మరోసారి ఏపీ లో పవర్ లోకి రావడానికి సర్వ శక్తులూ ఒడ్డుతున్నారు వైయస్ జగన్ మోహన్ రెడ్డి. బలమైన ప్రాంతీయ పార్టీకి ఆయన అధ్యక్షుడు .జూ షర్మిల.ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో ట్రెండింగ్ పేరు. ఈ నెల 4వ తేదీన కాంగ్రెస్ లో చేరితే 10 రోజుల్లో నే ఏపీ అధ్యక్షురాలు అయిపోయింది. ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ కి ఊపిరి పోయ్యాలన్నా..గత వైభవం దిశగా పార్టీ నీ నడపాలన్నా అది షర్మిల వల్లే సాధ్యం అని కాంగ్రెస్ హై కమాండ్ నమ్ముతోంది. దానికి తోడు వైఎస్సార్ పై అభిమానం ఉండి.. జగన్ తో ఇమడ లేక పోతున్న వైసీపీ నాయకులకు పార్టీ నుండి బయటకు రావడానికి ఒక మార్గం గా షర్మిల కనిపిస్తున్నారు . దానితో మరో ఆలోచన కు తావు లేకుండా ఆమెకే పీసీసీ పగ్గాలు కట్టబెట్టారు హై కమాండ్ పెద్దలు. పైగా బలమైన రెడ్డి సామాజిక వర్గం ఆమెకు అదనపు బలం. ఆ వర్గం కాంగ్రెస్ ముందు నుండీ అండగా ఉంటూ వస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ లో ఉన్న షర్మిల తన కుమారుడి ఎంగేజ్మెంట్ అనంతరం ఏపీ లో అడుగుపెట్ట బోతున్నారు. ఆ తరువాత కాంగ్రెస్ లోకి పెద్ద ఎత్తున వలసలు ఉంటాయని ఆమె వర్గం అంచనా వేస్తోంది.పార్టీ పని అయిపోయింది అనుకున్న ప్రతీ సారీ టీడీపీ తిరిగి నిలదొక్కుకుంది అంటే అది నమ్మకమైన పసుపు సైనికులు,చంద్రబాబు రాజకీయ వ్యూహాల వల్లే అంటారు ఎనలిస్ట్ లు. 70ఏళ్ల పైబడ్డ వయస్సులో ఇప్పటికీ ఆయన పైనే తెలుగు తమ్ముళ్లు నమ్మకాలు పెట్టుకున్నారు. స్కిల్ స్కాం లో రిమాండ్ కు వెళ్లి వచ్చిన చంద్రబాబు ప్రజల్లో వచ్చిన సానుభూతి నీ ఓట్ల రూపంలో మార్చుకునే పనిలో బిజీగా ఉన్నారు. కుమారుడు లోకేష్ ఒక ప్రక్క అండగా ఉండగా . జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోవైపు నమ్మకమైన తోడుగా ఉన్నారు.ఏపీలో ఎలాగైనా సొంతంగా బలపడాలన్న బీజేపీ ఆశలు ఎప్పుడూ దెబ్బ తింటూనే ఉన్నాయి . ఏరి కోరి తెచ్చుకున్న నాయకులు పార్టీ బలోపేతానికి ఏమాత్రం ఉపయోగ పడకపోవడంతో పురంధ్రీశ్వరి నే పార్టీ అధ్యక్షురాలు చేశారు కమలం పార్టీ పెద్దలు. దానికి తగ్గట్టు గానే రాష్ట్రం మొత్తం తిరుగుతూ బీజేపీనీ క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు ఆమె. ఎన్టీఆర్ వారసత్వం తో పాటు స్వతహాగా అబ్బిన ప్రతిభా పాటవాలు ఆమె సొంతం . స్వయానా చంద్రబాబుకు వరసకు వదిన అయిన పురం ద్రీశ్వరి ఒకవేళ బీజేపీ టీడీపీ జనసేన ల మధ్య ఎన్నికల పొత్తు ఏర్పడితే కీలకపాత్ర పోషించబోతున్నారు .ఏపీలో జనసేన కూడా కీలకంగా మారినా ఆల్రెడీ టీడీపీ తో పొత్తులోన్ ఉంది కాబట్టి ప్రత్యేకించి చెప్పడం లేదు. కానీ మిగిలిన నాలుగు పార్టీలు..అందులో రెండు నేషనల్..రెండు ప్రాంతీయ పార్టీల అధ్యక్ష పదవులు రెండు కుటుంబాల చేతుల్లోనే ఉండడం 2024 ఏపీ ఎన్నికల్లో ఒక విశేషం గా చెప్పుకోవచ్చు .

# సింధియా నుంచి సునీల్ జాఖడ్ దాకా..

కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాకులు తగులుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ...నేతలు ఒక్కొక్కరు పార్టీని వీడుతున్నారు. రాహుల్ గాంధీతో సాన్నిహిత్యం ఉన్నవారు, పార్టీ సీనియర్ నేతలు హస్తం పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. కొందరు రాహుల్ గాంధీ నాయకత్వంపై తప్పు పడుతూ రాజీనామా చేస్తున్నారు. మరికొందరేమో కాంగ్రెస్ హైకమాండ్ తీరుపై విమర్శలు చేస్తున్నారు. పదేళ్ల పాటు కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు కేంద్ర మంత్రి పదవులు అనుభవించిన వారు కూడా బయటకు వెళ్లిపో తున్నారు. హస్తం పార్టీని వీడిన నేతల చిట్టా తిరగేస్తే...భారీగా ఉంది. ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్ పార్టీని వీడి...ఆ పార్టీ గెలుపు ఆశలపై దెబ్బ కొట్టారు. రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా భారత్ జోడో న్యాయ్ యాత్ర చేస్తుంటే... ఆయన స్నేహితుడు, కేంద్ర మాజీ మంత్రి మిలింద్ దేవ్‌రా పార్టీకి గుడ్ బై చెప్పారు. 2012-2014 మధ్య నౌకాయాన శాఖా మంత్రిగా, కమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిగా పని చేశారు. ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలోని శివసేనలో చేరిపోయారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇద్దరు కేంద్ర మాజీ మ ంత్రులు...రాహుల్ గాంధీతో సన్ని హితంగా మెలిగిన ఆర్పీఎన్ సింగ్, జితిన్ ప్రసాద హస్తం పార్టీకి రాం రాం చెప్పారు. కేంద్ర మాజీ మంత్రి, ఉత్తరప్రదేశ్‌లో మంచి పట్టున్న ఆర్పీఎన్ సింగ్...2022 జనవరిలో ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికలకు కొద్దిరోజుల ముందు పార్టీని వీడారు. మరో కేంద్ర మాజీ మంత్రి జితిన్ ప్రసాద కూడా అదే దారిలో నడించారు. రాహుల్ గాంధీ టీమ్‌లో పని చేసిన ఆయన యూపీ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి...కాషాయ పార్టీలో చేరిపోయారు.రాహుల్ గాంధీతో అత్యంత సన్నిహితంగా మెలిగిన నేతల్లో జ్యోతిరాదిత్య సింధియా



ముందు వరుసలో ఉండేవారు. 2020లో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి కమల్‌నాథ్‌కు అప్పగించడంతో... ఆగ్రహంతో రగిలిపోయారు. తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి...బీజేపీలో చేరారు. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వంలో విమానయాన శాఖా మంత్రిగా పని చేస్తున్నారు జ్యోతిరాదిత్య సింధియా. పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగిన సునీల్ జాఖడ్ 2022లో పార్టీకి రాజీనామా చేశారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేసి... బీజేపీలో చేరిపోయారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కించుకున్నారు. అదే రాష్ట్రానికి చెందిన కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నేత అశ్వనీ కుమార్...2022 ఫిబ్రవరిలో హస్తం పార్టీకి బై బై చెప్పేశారు. ఎంపీ, ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా పని చేసిన కెప్టెన్ అమరీ ం దర్...పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల ము ందు...కాంగ్రెస్‌కు షాకిచ్చారు. గుజ రాత్‌కు అసెంబ్లీ ఎన్నికల ముందు హార్దిక్ పటేల్, అల్పేష్ ఠాకూరు హస్తం పార్టీకి ఝలక్ ఇచ్చారు. గుజరాత్ పటీదార్ నేత హార్దిక్ పటేల్‌ను 2019లో...రాహల్ గాంధీ పార్టీలోకి తీసుకొచ్చారు. 2022లో రాష్ట్ర కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమ ర్శలు చేస్తూ రాజీనామా చేశారు. ఊహించని విధంగా బీజేపీలో చే రి...ఆ పార్టీ తరపున అసెంబ్లీకి ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా వ్యవహరించిన హిమంత బిశ్వ శర్మ...ముఖ్యమంత్రి పదవి దక్కలేదన్న కారణంతో పార్టీని వీడారు. ఏకే ఆంటోనీ తన యుడు అనిల్ అంటోని కూడా బీజేపీలో చేరారు. గులాం నబీ ఆజాద్, కపిల్ సిబల్ బయటకు వెళ్లి పోయారు. క్రిష్ణ తీర్థ్, ఛౌదరీ బీరేం దర్ సింగ్, మహారాష్ట్ర మాజీ పీసీసీ చీఫ్ రంజిత్ దేశ్‌ముఖ్ గుడ్ బై చెప్పారు. మరో వైపు లోక్ సభ ఎన్నికలకుముందు ఇండియా కూటమి నేతలు ప్రజలకు వినో దాన్ని పంచుతున్నారని, కాంగ్రెస్ నేతలను పాపులుగా అభివర్ణిస్తూ అస్సాం సీఎం హిమంత బిస్వ శర్మవ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపు తున్నాయి. ప్రధాని మోదీని వ్యతి రేకించేందుకే కూటమి ఏర్పడిందని అన్నారు. "ఇండియా కూటమి ఓ సోప్ ఒపెరా. అందులో నేతలు వినోదాన్ని పంచుతుంటారు. ఉదయం ఒకరు, సాయంత్రం ఒకరు అలక చెందుతారు. మోదీని టార్గెట్ చేయడమే కూటమి పని. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అయోధ్యలో రామమందిర నిర్మాణం చేపట్టకుండా కుట్రలు చేసింది. బాబర్ వారికి అత్యంత ప్రీతి పాత్రుడు.బాబర్ దగ్గరకు వెళ్లడం కాంగ్రెస్ కి నచ్చింది. కానీ రాముడి దగ్గరికి రావడం నచ్చలేదు. వారు పాపులు. పాపులుగానే మిగిలి పోతారు. వారిని రామ మం దిర ప్రారంభోత్సవానికి ఆహ్వా నించడం తప్పు. రాముడిపై విశ్వా సం ఉన్నవారిని మాత్రమే ఆహ్వా నించాలి. రాముడు, బాబర్ పక్క పక్కన ఉంటే కాంగ్రెస్ నేతలు తొలుత బాబర్ కే నమస్కరిస్తారు. అసోం సీఎం నితీష్ కుమార్ ఇండియా కూటమి కన్వీనర్ పదవిని తిరస్కరించారు. ఇలాంటి వినో దాన్ని పంచే వార్తలు ఎన్నికలు జరిగే వరకూ వస్తూనే ఉంటాయి. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర చేస్తున్నారు. రాముడికి అన్యాయం చేసిన వ్యక్తి దేశానికి ఏం న్యాయం చేస్తారు" అని వ్యాఖ్యానించారు.ఎప్పుడూ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే హిమంత తాజా కా మెంట్స్ ప్రకంపనలు సృష్టి స్తున్నాయి

# కళ్ళు, నోరు, చెవులు మూసుకుని అంగన్వాడీలు 37వ రోజు నిరసన



మైదుకూరు ప్రజాపాలన ప్రతినిధి: కడప జిల్లా మైదుకూరు మండలంలో అంగన్వాడీల డిమాండ్ల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న సమ్మె 37వ రోజు మైదుకూరులో కళ్ళు, చెవులు నోరు, మూసుకొనివిన్నుత్నంగా నీరసన కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి జి,శివకుమార్ ఏఐటియుసి నియోజకవర్గ నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారు చెడు వినవద్దు, చెడు మాట్లాడవద్దు,చెడు చూడవద్దు అని సూక్తులు చెప్పాడని నేటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అంగన్వాడీలు 37 రోజులుగా సమ్మె చేస్తుంటే కళ్ళతోచూడటం లేదని వారి డిమాండ్లను చేవులుండి వినటం లేదని,వారి సమస్యలను పరిష్కరిస్తామనినోటితో చెప్పడం లేదని అందుకు నీరసంగానే నేడు కళ్ళు,చెవులు నోరు మూసుకొని నీరసన కార్యక్రమాన్ని చేపట్టామని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 11 తేదీన అంగన్వాడీలకు సోకాజ్ నోటీసు ఇచ్చిందని వాటికి సమాధానాలు చెప్పాలని తెలిపిందని అయితే సోకాజ్ నోటీసు నందు ఇచ్చిన పదకొండవ పాయింట్ ప్రకారం సమ్మె నోటీసు ఇచ్చి సమ్మెలో అంగన్వాడీలు పాల్గొన్నారు ఇది జరిగిందని 12-12-2023 నుండి సమ్మె జరుగుతూ ఉంటే జనవరి ఆరవ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల మీద ఎస్మా ప్రయోగించి జీవో నెంబర్ 2 విడుదల చేసి సమ్మెను నిషేధించింది అప్పటికి సమ్మె చట్టబద్ధమైనదాని కానీ ఆరవ తేదీ నుండి సమ్మె చట్ట వ్యతిరేకం ఎలా అవుతుందని వారు ప్రశ్నించారు ప్రభుత్వం ఇచ్చిన సమ్మె నోటీస్కు సమాధానంగా నేడు ఐ సి డి సి ప్రాజెక్ట్ అధికారికి రాత పూర్వకంగా సమాధానం ఇస్తున్నామని వారు తెలిపారు.ప్రభుత్వము అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరిస్తుందని ఆశాభావంతో ఎదురు చూశారని కానీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని అందువలనే నేటి నుండి విజయవాడ ధర్నా చౌక్ నందు నిరవధిక నిరాహార దీక్షలు సిద్ధమయ్యారని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలనివారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో జరిగే నిరవధిక నిరాహార దీక్షలకు మద్దతుగా ఉద్దీతమైన ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని నిరవధిక నిరాహార దీక్షలో ఏ ఒక్కరికి ఏమైనా ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వై,అజయ్ కుమార్ యూనియన్ నాయకురాల్లు చెన్నమ్మ, అంజనాదేవి, ధనలక్ష్మి, భారతి, లక్ష్మి, అనురాధ, ప్రవల్లిక, ప్రభావతి శ్యామల, రమాదేవి, రామ తులసి, రిజ్వానా, అన్నపూర్ణ, లత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. నిర్వహిస్తున్న సమ్మె 37వ రోజు మైదుకూరులో కళ్ళు, చెవులు నోరు, మూసుకొనివిన్నుత్నంగా నీరసన కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి జి,శివకుమార్ ఏఐటియుసి నియోజకవర్గ నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారు చెడు వినవద్దు, చెడు మాట్లాడవద్దు,చెడు చూడవద్దు అని సూక్తులు చెప్పాడని నేటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అంగన్వాడీలు 37 రోజులుగా సమ్మె చేస్తుంటే కళ్ళతోచూడటం లేదని వారి డిమాండ్లను చేవులుండి వినటం లేదని,వారి సమస్యలను పరిష్కరిస్తామనినోటితో చెప్పడం లేదని అందుకు నీరసంగానే నేడు కళ్ళు,చెవులు నోరు మూసుకొని నీరసన కార్యక్రమాన్ని చేపట్టామని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 11 తేదీన అంగన్వాడీలకు సోకాజ్ నోటీసు ఇచ్చిందని వాటికి సమాధానాలు చెప్పాలని తెలిపిందని అయితే సోకాజ్ నోటీసు నందు ఇచ్చిన పదకొండవ పాయింట్ ప్రకారం సమ్మె నోటీసు ఇచ్చి సమ్మెలో అంగన్వాడీలు పాల్గొన్నారు ఇది జరిగిందని 12-12-2023 నుండి సమ్మె జరుగుతూ ఉంటే జనవరి ఆరవ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల మీద ఎస్మా ప్రయోగించి జీవో నెంబర్ 2 విడుదల చేసి సమ్మెను నిషేధించింది అప్పటికి సమ్మె చట్టబద్ధమైనదాని కానీ ఆరవ తేదీ నుండి సమ్మె చట్ట వ్యతిరేకం ఎలా అవుతుందని వారు ప్రశ్నించారు ప్రభుత్వం ఇచ్చిన సమ్మె నోటీస్కు సమాధానంగా నేడు ఐ సి డి సి ప్రాజెక్ట్ అధికారికి రాతపూర్వకంగా సమాధానం ఇస్తున్నామని వారు తెలిపారు.ప్రభుత్వము అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరిస్తుందని ఆశాభావంతో ఎదురు చూశారని కానీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని అందువలనే నేటి నుండి విజయవాడ ధర్నా చౌక్ నందు నిరవధిక నిరాహార దీక్షలు సిద్ధమయ్యారని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలనివారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.విజయవాడలో జరిగే నిరవధిక నిరాహార దీక్షలకు మద్దతుగా ఉద్దీతమైన ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని నిరవధిక నిరాహార దీక్షలో ఏ ఒక్కరికి ఏమైనా ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వై,అజయ్ కుమార్ యూనియన్ నాయకురాల్లు చెన్నమ్మ, అంజనాదేవి, ధనలక్ష్మి, భారతి, లక్ష్మి, అనురాధ, ప్రవల్లిక, ప్రభావతి శ్యామల, రమాదేవి, రామ తులసి, రిజ్వానా, అన్నపూర్ణ, లత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు


నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted fromincome tax under section 80G of income tax act, 1961
Join & Support
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE DARE ... to achieve what we wish
WE CARE ... to support us
Contact: 7416358036

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

SNEHA MACS LTD Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రాడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

SNEHA MACS LTD Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55,000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)

కావలెను
స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# టీడీపీలోకి మాగుంట...

ఒంగోలు, జనవరి 18, ప్రజాపాలన ప్రతినిధి :ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి దూకుడు పెంచారు. వైసీపీని వీడేందుకు దాదాపు నిర్ణయించుకున్నారు. టిడిపిలో చేరేందుకు కీలక చర్చలు జరుపుతున్నారు. ఇప్పటికే ఆయనకు ఎంపీ అభ్యర్థిగా గ్రీన్ సిగ్నల్ లభించింది. తన కుమారుడు ఎమ్మెల్యే టికెట్ విషయమై సస్పెన్స్ కొనసాగుతోంది. చంద్రబాబు నుంచి అనుమతి వచ్చిన మరుక్షణం ఆయన టిడిపిలో చేరే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల ముందు టిడిపి నుంచి వైసీపీలో చేరిన ఆయన.. ఒంగోలు ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. కానీ ఎన్నికల్లో ఆయనకు టికెట్ విషయంపై జగన్ స్పష్టత ఇవ్వడం లేదు. దీంతో ప్రత్యామ్నాయం వైపు మాగుంట అడుగులు వేస్తున్నారు. టిడిపిలో చేరితేనే బాగుంటుందన్న స్థిర నిర్ణయానికి వచ్చారు. కుమారుడితో పాటు టిడిపిలోకి ఎంట్రీ ఇవ్వాలని భావి స్తున్నా రు.మరోవైపు ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసీపీ రాజకీయాల్లో వివాదాలు ఎక్కువయ్యాయి. ముఖ్యంగా వైవి సుబ్బారెడ్డి, బాలినేని శ్రీనివాస్ రెడ్డి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు అసెంబ్లీ సీటు తనకు, ఎంపీ స్థానం మాగుంట శ్రీని వాసుల రెడ్డికి ఇవ్వాలని



బాలినేని కోరుతూ వచ్చారు. కానీ హై కమాండ్ మాత్రం ఒంగోలు నుంచి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని బరిలో దించాలని చూస్తోంది. అదే విష యాన్ని బాలినేనికి స్పష్టం చేసింది. అయితే ఎంపీగా మాగుంట శ్రీనివాసులు రెడ్డికి టికెట్ ఇస్తేనే తాను పోటీ చేస్తానని.. లేకుంటే లేదని బాలినేని తేల్చి చెప్పినట్లు సమాచారం. అయితే దీనిపై వైసీపీ హై కమాండ్ నుంచి సానుకూల స్పందన రాలేదు. అందుకే మా గుంట శ్రీనివాసులు రెడ్డి టిడిపిలో చేరేందుకు ఏర్పాట్లు చేసు కుం టున్నట్లు స మా చారం.మాగుంట శ్రీని వా సులు రెడ్డి టిడిపిలో చేరితే నె ల్లూరు ఎంపీ స్థానాన్ని కట్టబెట్టే అవకాశం ఉంది. మరోవైపు ఆయన కుమా రుడు రాఘవకు సైతం కావలి టి క్కట్ అడుగు తున్నట్లు తెలుస్తోంది. 2024 ఎన్నికల్లో కుమారుడికి పొలిటికల్ ఎంట్రీ ఇవ్వాలని మాగుంట శ్రీనివాసులు రెడ్డి భావిస్తున్నారు. కానీ జగన్ నుంచి సానుకూలత రాలేదు. పెద్ద మొత్తంలో నగదు కడితేనే టిక్కెట్ అని షరతు పెట్టినట్లు తెలుస్తోంది. పైగా కుమారుడికి అవకాశం లేదని.. పోటీ చేస్తే మీరే చేయాలని కండిషన్ పెట్టినట్లు సమాచారం. మరోవైపు అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేరును పరిశీలించడాన్ని మాగుంట జీర్ణించుకో లేకపోతు న్నారు. అందుకే టిడిపిలో చేరి నెల్లూరు ఎంపీ సీటుతో పాటు తన కుమారుడికి కావలి అసెంబ్లీ సీటు దక్కించుకోవాలని భావి స్తున్నారు. ఇప్పటికే చంద్రబాబుతో చర్చించినట్లు సమాచారం. అటు కావలి అసెంబ్లీ నియోజకవర్గంలో టిడిపికి బలమైన నాయకత్వం అవసరం. అక్కడ మాగుంట కుటుంబానికి మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అందుకే ఆ నియోజకవర్గం అయితే తన కుమారుడికి సరిపోతుందని మాగుంట శ్రీనివాసులు రెడ్డి భావిస్తున్నారు. చంద్రబాబు నుంచి గ్రీన్ సిగ్నల్ లభించిన మరుక్షణం మాగుంట తన కుమారుడితో టిడిపిలో చేరడం ఖాయంగా తెలుతోంది.అయితే బాలినేని శ్రీనివాస్ రెడ్డి వ్యవహారం ఇంతవరకు తేలలేదు. ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మాగుంట కుటుంబం ఉండాలని బాలినేని పట్టుపడుతున్నారు. అయితే బాలినేనికి సైతం ఒంగోలు అసెంబ్లీ సీటు విషయంపై ఇంతవరకు స్పష్టత లేదు. దీంతో వేచి ఉండడం వృధా అని మాగుంట శ్రీనివాసులు రెడ్డి బాలినేనికి సముదాయిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే మాగుంట మాదిరిగా బాలినేని నిర్ణయం తీసుకునే అవకాశం లేదు. బాలినేని ఒంగోలు అసెంబ్లీ స్థానాన్ని ఆశిస్తున్నారు. కానీ అక్కడ దామెర్ల జనార్ధన ఉన్నారు. ఆయనకు తప్పించి బాలినేని టిక్కెట్ ఇవ్వడం అసాధ్యం. అయితే జాప్యం చేస్తే ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయని మా గుంట ఆలోచన చేస్తున్నట్లు తెలు స్తోంది. దాదాపు పార్టీని వీడితే మేలు జరుగుతుందని ఆయన ఒక నిర్ణ యానికి వచ్చారు. త్వరలో తెలు గుదేశం పార్టీలో చేరనున్నారు. అయితే మాగుంట వెంట బాలినేని వస్తారా?

## గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి: ఎంపిడివో శ్రీనివాస్



గుడ్లవల్లేరు ప్రజాపాలన : గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయములో గ్రామ అభివృద్ధి ప్రణాళిక శిక్షణా తరగతులు గురువారం రెండవ రోజు జరిగినది. మండల పరిషత్ అధ్యక్షులు కొడాలి సురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు, గ్రామ సర్పంచ్ లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు , సచివాలయ గ్రేడ్ - 4, గ్రేడ్ 6, మరియు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి దారపు శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి పథం లో పయనించడానికి ఈ జి.పి.డి.పి. శిక్షణా తరగతుల వల్ల చాలా ఉపయోగం ఉందని, గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి అని, గ్రామ సర్పంచ్ , సభ్యులు అధికారుల ద్వారా గ్రామాలలో ఏ ఏ పనులు చేపట్టవచ్చో కూడా తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమములో మండల విస్తరణాధికారి దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమాల ద్వారా గ్రామ పాలన చేసినట్టయితే ప్రతి గ్రామం పురోగతిని సాధిస్తుందని పేర్కొన్నారు. శిక్షణా తరగతులలో ఆనంద్ బాబు, భాగ్యరాజు మరియు రాంబాబు ఎన్నో విషయాలు సచివాలయ సిబ్బందికి తెలిపారు.

# షర్మిల కు లిట్మస్ టెస్ట్....

కడప, జనవరి 18, ప్రజాపాలన ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా షర్మిల బాధ్యతలు చేపట్టనున్నారు. వెంటనే అమల్లోకి వచ్చేలా కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ చీఫ్ గా బాధ్యతలు ఇచ్చింది. కుమారుడి పెళ్లి పనుల్లో కాస్త బిజీగా ఉన్న షర్మిల రెండు, మూడు రోజుల్లో బాధ్యతలు తీసుకునే అవకాశం ఉంది. షర్మిల ముందున్న మొదటి టార్గెట్ రాబోయే జమిలీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పుంజుకుందన్న నమ్మకాన్ని కలిగించడం. అందు కోసం ప్రభావవంతమైన ఓటు షేర్ తెచ్చుకోవాల్సి ఉంటుంది. గత ఎన్నికల్లో నోటా కంటే తక్కువ ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి. అంటే ఒక శాతం కన్నా తక్కువ. ఇప్పుడు షర్మిలపై కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఆశలు పెట్టుకుంది. ప్రభుత్వ వ్యతిరేకత, కాంగ్రెస్‌పై ప్రజల్లో అభిమానం వెనక్కి తెచ్చుకోవడం వైఎస్ కుమార్తె మళ్లీ పార్టీ బాధ్యతలు తీసుకోవడం ఇలా అనేక అంశాల ద్వారా కాంగ్రెస్ పార్టీ మళ్లీ పూర్వ వైభవం కోసం ప్రయత్నిస్తోందని అనుకోవచ్చు. ఈ విషయంలో కాంగ్రెస్ హైకమాండ్ చేయగలి గిందేమీ లేదు. అంతా షర్మిల చేతుల్లోనే ఉంది.ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు జీరో పొజిషన్‌లో ఉంది. ఆ పార్టీ పోగొట్టుకోవడానికి ఏమీ లేదు. ఎంత వచ్చినా వచ్చినట్లే. అయితే షర్మిల పరిస్థితి అలా లేదు. కాంగ్రెస్ పార్టీని ఉపయోగించుకుని షర్మిల బలం పుంజుకుంటే ఆమె రాజకీయ జీవితానికి అంత మంచిది. ఇప్పటికే తెలంగాణలో షర్మిల రాజకీయ పార్టీ పెట్టి విఫలమయ్యారు. సుదీర్ఘమైన పాదయాత్ర చేసి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి పార్టీని నడిపినా ప్రయోజనం లేకపోయింది. కాంగ్రెస్ పార్టీకి మద్దతు పేరుతో పోటీ నుంచి విరమించుకోవడం వ్యూహాత్మక నిర్ణయం. అక్కడ పోటీ చేసి ఉన్నట్లయితే ఇప్పుడు ఏపీలోకి ఎంట్రీ ఇచ్చినా ప్రభావం ఉండేది కాదు. అక్కడ పోటీ చేయకపోవడం .. కాంగ్రెస్ అధికారంలోకి రావడం వల్ల షర్మిల ఇమేజ్ తటస్థంగా ఉండిపోయింది. ఇప్పుడు ఆమె సువర్ణావకాశం వచ్చినట్లే. రాజకీయంగా బలోపేతం అవ్వాలను?కుంటే.. షర్మిలకు




కాంగ్రెస్ గొప్ప చాన్స్ ఇచ్చినట్లే. ఏ రాజకీయ పార్టీకి అయినా ఓటు బ్యాంక్ అనేది ఉండాలి. అలా ఉంటేనే ఆ పార్టీ ఎన్నికల రేసులోకి వస్తుంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి ఓటు బ్యాంక్ లేదు. సంప్రదాయ కాంగ్రెస్ వాదులు అందరూ ఇష్టం ఉన్నా లేకపోయినా వైఎస్ఆర్ కాంగ్రెస్ కే ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. కారణం కాంగ్రెస్ కు ఓటు వేస్తే నిర్వీర్యం అయిపోతుందన్న ఆలోచనే. వైఎస్ కుమారుడు జగన్ నాయకత్వంలో ఉన్న పార్టీలోనే చాలా మంది కాంగ్రెస్ ను చూసుకుంటున్నారు. కాంగ్రెస్ కు మద్దతుగా ఉన్న వర్గాలన్నీ గుంపగుత్తగా వైఎస్ జగన్ కు మద్దతు పలకడమే దీనికి సంకేతం. ఇప్పుడు వైఎస్ మరో బిడ్డ కాంగ్రెస్ ద్వారా ఎంట్రీ ఇస్తున్నారు. ఏపీలో వివిధ కారణాలతో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌ను మళ్లీ వెనక్కి తెచ్చుకోవడానికి షర్మిలకు చాన్స్ వచ్చింది. అయితే ఇది అంత తేలికగా జరిగే అవకాశం లేదు. పూర్తి స్థాయిలో షర్మిల నాయకత్వ సామర్థ్యం చూపించి.. కాంగ్రెస్సే మన పార్టీ అందర్నీ నమ్మిం చగలగాలి. ఏపీలో రాజకీయాలు చేయాలని షర్మిల నిర్ణయిం చుకున్నారంటే.. అన్నింటికీ సిద్ధపడి ఉంటారని అనుకోవాలి. తాను తలపడబోయే ప్రత్యర్థుల్లో కుటుంబసభ్యులు ఉంటారు. అంటే.. సొంత సోదరుడు ఉంటారు. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీతోనే ఆమె ఎక్కువ పోరాటం చేయాలి. ఎందుకంటే ఆ పార్టీ నుంచే ఓటు బ్యాంక్ వెనక్కి రావాల్సి ఉంది. ఇందు కోసం షర్మిల కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి రావొచ్చని చెబుతున్నారు. అందులో మొదటిది తాను స్వయంగా కడప పార్లమెంట్ లేదా పులివెందుల అసెంబ్లీకి పోటీ చేయడం. ఎక్కడ పోటీ చేసినా ఖచ్చితంగా కుటుంబసభ్యుల మీదుగానే పోటీ చేయాల్సి ఉంటుంది. ఇలాంటి సమరం చేయకపోతే రాజకీయాల్లో షర్మిల ప్రయత్నాలు తేలికగా అయిపోతాయి. చేస్తే.. అన్నాచెల్లెళ్ల సవాల్‌గా మారుతుంది. ఇది రెండు పార్టీల మధ్య క్లాష్ కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మంచి దారి అవుతుంది. ఇప్పుడు షర్మిల జగన్మోహన్ రెడ్డి లేదా అవినాష్ రెడ్డిపై పోటీ చేయడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ఊపు తీసుకు వచ్చే అవకాశం ఉంది. షర్మిల తీసుకున్న టాస్క్ చిన్నది కాదు. అతి తక్కువ సమయంలోనే తన ప్రభావాన్ని ఏపీలో చూపించాల్సిన సమయం వచ్చింది. ఎన్నికల షెడ్యూల్ మరో నెల.. నెలన్నరలో వస్తుందన్న ప్రచారం ఉంది. ఇలాంటి సమయంలో షర్మిల ఏపీ పీసీసీ చీఫ్ అయ్యారు. ఆమె మొదటి నుంచి ప్రారంభించారు. గతంలో వైఎస్ పీసీసీ చీఫ్ అయ్యే సమయానికి కాంగ్రెస్ అధికారంలో లేకపోవచ్చు కానీ.. బలమైన పార్టీగా ఉంది. కానీ ఇప్పుడు అదే పార్టీని బలోపేతం చేసి తాను బలోపేతం కావాల్సిన క్లిష్టమైన చాలెంజ్ ను షర్మిల తీసుకున్నారు. ఎంత వరకూ ఈ విషయంలో ఫలితాలు సాధిస్తారనేది.. ఎన్నికల ఫలితాల తర్వాతే తేలుతుంది. గెలుపోటముల్ని మార్చే అంత ఓటింగ్ శాతం సాధిస్తే.. షర్మిలకు తిరుగులేని రాజకీయ భవిష్యత్ ఉంటుందని అంచనా వేయవచ్చు.

## ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు



గోకవరం ప్రజా పాలన జనవరి 18 మండలం రంప యర్రంపాలెం గ్రామంలో నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలు గ్రామ తెదేపా అధ్యక్షులు సత్యం పెద్దబ్బులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ విగ్రహానికి సత్యం పెద్ద అబ్బులు, నార ప్రసాద్, భాదంపుడి హర్షిత ప్రకాష్ ,జాజుల అవతారం, నందం పాపరావు పూలమాలనివేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ వల్లే రాజకీయ చైతన్యం వచ్చిందని ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికి చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తు చేసుకున్నారు.పేదవారి ఆకలి తీర్చిన ఎన్టీఆర్ సంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రాల్లో అమలవుతున్నాయని తెలిపారు.మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఎన్టీఆర్.. పటేల్,పట్వారీ వ్యవస్థలను రద్దు చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని కొనియాడారు.ఎన్టీఅర్ నడిచిన మార్గం ఎందరికో స్ఫూర్తి దాయకమని.. నటుడిగా ప్రయోగాలకు ఆధ్యుడు ఎన్టీఆర్ నీ స్మరించుకున్నారు. తెలుగుదేశం జనసేన ఆధ్వర్యంలో 2024 ఎన్నికల్లో జగ్గంపేట శాసనసభ్యులు గా జ్యోతుల నెహ్రుని అత్యంత మెజారిటీ తో నెగ్గించుకొని చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసు కుందామని వారు అన్నారు.కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు

గుడివాడ : టిడిపి ఇన్చార్జ్ వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య, జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. నాగవరప్పాడు వంతల వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం గుడివాడ పట్టణ పురవీధుల్లో వందలాదిమంది టిడిపి నాయకులతో అభిమానులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఉన్న నందమూరి తారకరామారావు కాంస్య విగ్రహం వద్దకు చేరుకొని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ మటాల మంత్రికుడి కొడాలి నాని ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు షోలు కవుర్లు చెబుతాడన్నారు. ఎన్టిఆర్ నాకు దేవుడు అని చెప్పి దేవుడి కొడుకులు, కూతుళ్ళను తిట్టే సంస్కృతి నాని నైజమన్నారు. వెన్నుపోటు గుర్చి మాట్లాడే నీవు టిడిపి వెన్నుపోటు పొడవలేదన్నారు. ప్రజలు నిన్ను ఓడిస్తారని తెలిసి షోలు చేస్తున్నవన్నారు. ఈ కార్యక్రమంలో కకారాల సురేష్, దింట్యా రాంబాబు, వాసే మురళీ, పెద్ద ఎత్తున టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కొడాలి నాని ఆధ్వర్యంలో...

ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో భాగంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అధ్వర్యంలో ఎన్టిఆర్ 28వ వర్ధంతిని పురస్కరించుకుని ర్యాలి నిర్వహించి అనతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ అనాడు ఎన్టీఆర్ కు వెనుపోటు పొడించిన చంద్రబాబు ఓట్లు కోసం నేడు ఎన్టీఆర్ పేరు ఫోటోలతో అనేక రాజకీయాలు చేస్తున్నారన్నారు. నేడు బాలకృష్ణ తన అల్లుడు కోసం జూనియర్ ఎన్టిఆర్‌కు వెనుపోటు పోడుస్తునరన్నారు. ఇప్పుడు ఎన్టీఆర్ జీవితం తమకు ఆదర్శం అంటూ చెప్పుకుంటున్న నాయకులు, నాడు ఆయనకు వెన్నుపోటు పొడిచి క్షోభకు గురి చేశారన్నారు. ఎన్టీఆర్ పదవిని దొంగలించిన దొంగలను ఆయన అభిమానులు మట్టి కరిపించాలని పిలుపునిచ్చారు. అనతరం పురపాల సంఘ కార్యాలయం వద్ద పేదలకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందివాడ ఎపిపి పెయ్యల ఆదాం, పాలేటి చంటి, వెంపటి సైమాన్, పర్వతనేని ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## యోగా విద్యా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం



మైదుకూరు ప్రజాపాలన ప్రతినిధి: నంద్యాల రోడ్ మైదుకూరు లో గల "వెంకట్ రాముడు" జూనియర్ కళాశాల నందు జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగాస్వామి వివేకానంద" చిత్రపటానికి పూలమాల సమర్పించి "యూత్ ఫర్ పీస్ డే" కార్యక్రమంలో యోగా విద్య గురించి కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగించడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ యోగ ఆచార్యులు "డాక్టర్ కృష్ణారెడ్డి" పాల్గొని యోగా విద్య వలన కలిగే ప్రయోజనాలను వివిధ ఆసనాలు ద్వారా కాలేజీ విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించడం తో పాటు యోగ విద్య సాధన చేయడం వలన శారీరక మరియు మానసిక ప్రశాంతత, ఆరోగ్యం తో పాటు ఏకాగ్రత దీర్ఘకాలిక జబ్బులను కూడా అదుపు చేయవచ్చునని అన్నారుఈ సందర్భంగా యోగా ఆచార్యులు డాక్టర్ "కృష్ణారెడ్డి' మరియు కళాశాల కరస్పాండెంట్ "శీలం వెంకటరాముడు" గారిని "శాలువా" తో ఘనంగా సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమం లో కళాశాల కరస్పాండెంట్ శీలం వెంకటరాముడు, ప్రిన్సిపాల్ బండి తిరుమలేష్, సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, సమరత సేవా ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారఖ్ దేవిశెట్టి సుబ్రమణ్యం, మండల కన్వీనర్ మద్దిలేటి రెడ్డి, వాగ్దాడం శివశంకర్, కళాశాల సిబ్బంది లు పాల్గొన్నారు

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జనవరి 18 ప్రజా పాలన ప్రతినిధి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలో అనేక ప్రాం తాలలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అంజ లి ఘటించారు ఈ కార్యక్రమాలలో భాగంగా పట్టణం లో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆయనకు ఘన నివాళి అర్పించారు రైతుపేట తెలుగుదేశం పార్టీ కా ర్యాలయంలో లెజెండరీ బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు దీనిలో భాగంగా కొంతమంది యువ కులు రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూరక్తాన్ని కృత్రిమం గా తయారు చేయలేమన్నారుప్రతీ ఒక్కరు జీవి తం లో ఒక్క సారైనా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిల వాలన్నారురక్తదానం చేసిన పార్టీ నాయకులకు అభి మానులకు కార్యకర్తలకు ప్రత్యేకమైన అభినందనలుతెలిపారు.

# విజయమ్మ వ్యూహం ఏమిటో...?

విజయవాడ, జనవరి 18, ప్రజాపాలన ప్రతినిధి : విజయమ్మ.. అలియాస్ వైఎస్.విజయలక్ష్మి.. పరిచయం అక్కరలేని పేరు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా పనిచేసిన దివంగత సీఎం వైఎస్.రాజశేఖరరెడ్డి భార్య. 2009లో వైఎస్సార్ మరణం తర్వాత కుటుంబం ఒక్కతాటిపై నిలిచింది. నాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఈ కుటుంబం కొన్ని రోజులకే ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేసింది. తండ్రి మరణం తట్టుకోలేక చనిపోయినవారి కుటుంబాలను పరామర్శించేందుకు కాంగ్రెస్ అధిష్టానం అనుమతి ఇవ్వకపోవడం ఒక కారణమైతే.. తండ్రి సీఎంగా ఉండి చనిపోయిన నేపథ్యంలో ఆ పదవి కొడుక్కు దక్కలేదన్న ఆవేదన మరోవైపు.. ఈ రెండింటికి తోడు.. ఢిల్లీ వెళితే కనీసం సోనియాగాంధీ అపాయింట్‌మెంట్ కూడా దక్కలేదన్న బాధ వెరసి.. కుటుంబం మొత్తం కాంగ్రెస్‌ను వీడింది. అప్పుడే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పురుడు పోసుకుంది. కాంగ్రెస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగా వైఎస్.విజయమ్మ గౌరవ అధ్యక్షురాలిగా, జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షుడిగా ఏర్పడిన ఈ పార్టీకి



తక్కువ కాలంలోనే మంచి ఆదరణ లభించింది.అయితే.. మనీ లాండరింగ్ కేసులో జగన్ అరెస్ట్ కావడంతో పార్టీ బాధ్యతను తల్లి విజయమ్మ, చెల్లి షర్మిల భుజానికెత్తుకున్నారు. ఓదార్పు యాత్ర పేరుతో షర్మిల పాదయాత్ర చేశారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ క్రమంలో రాష్ట్ర విభజన జరిగింది. దాదాపు 16 నెలలు జగన్ జైల్లో ఉండేందుకు కాంగ్రెస్సే కారణమని తల్లి, చెల్లి విస్తృతంగా ప్రచారం చేశారు. దీంతో రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రలో కాంగ్రెస్‌పై వ్యతిరేకత పెరగగా, వైసీపీకి ఆదరణ లభించింది. దీంతో 2014 అసెంబ్లీ ఎన్నికల్లో 60 ఎమ్మెల్యే సీట్లను గెలిపించారు. ప్రధాన ప్రతిపక్షంగా నిలబెట్టారు. టీడీపీ అధికారంలోకి వచ్చింది.ఇక 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జగనన్న వదిలిన బాణంలా షర్మిల వైసీపీ తరఫున విస్తృతంగా ప్రచారం చేశారు. బైబై బాబు అంటూ.. టీడీపీ ఓటమిలో కీలక పాత్ర పోషించారు. దీంతో వైసీపీ భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. అన్న తనకు ఏదైనా పదవి ఇస్తారని ఆశించిన షర్మిలకు భంగపాటే ఎదురైంది. దీంతో తెలంగాణకు వెళ్లిన షర్మిల 2021లో అక్కడ వైఎస్సార్‌టీపీ పార్టీని స్థాపించారు. ఈ సమయంలో విజయమ్మ కూతురుకు అండగా నిలిచారు. తన బిడ్డను ఆదుకోవాలని తెలంగాణ ప్రజలను కోరారు. వైఎస్సార్ సంక్షేమ పాలన తీసుకొస్తుందని తెలిపారు.ఏ పార్టీ అయితే తమ కుటుంబం పాలిట శాపం అనుకున్నారో.. అదే పార్టీలో షర్మిల జనవరి 4న చేరారు. తాను స్థాపించిన వైఎస్సార్‌టీపీని విలీనం చేశారు. జనవరి 16న కాంగ్రెస్ అధిష్టానం ఆమెకు ఏపీ పీసీసీ పగ్గాలు అప్పగించింది. ఇంత వరకు బాగానే ఉన్నా.. ఇప్పుడు విజయమ్మ ఎటువైపు ఉంటారన్న చర్చ ఏపీ పాలిటిక్స్‌లో జరుగుతోంది. తన భర్త చావుకు కారణం, కొడుకు జైలుకు వెళ్లడానికి కారణమైన కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తారా.. లేక తిరిగి కొడుకుతో ఉంటారా అన్న చర్చ జరుగుతోంది.బహిరంగ సభల్లో మీ బిడ్డ.. మీ బిడ్డ అని ప్రసంగించే సీఎం జగన్ సొంత తల్లి విజయమ్మను మాత్రం ఎప్పుడో దూరం చేసుకున్నారు. షర్మిల పార్టీ స్థాపించిన తర్వాత విజయమ్మ వైసీపీ గౌరవ అధ్యక్షురాలి పదవికి రాజీనామా చేశారు. కూతురుతో కలిసి తెలంగాణలో ప్రచారం చేశారు. మళ్లీ షర్మిల ఏపీకి వచ్చారు. కాంగ్రెస్‌లో చేరారు. ఈ నేపథ్యంలో విజయమ్మ కూడా కొడుకు కన్నా.. కూతురుకే మద్దతు ఇచ్చే అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది. కొన్ని రోజులుగా విజయమ్మ జగన్ ఇంటికి వెళ్లడం లేదు. షర్మిత తన కుమారుడి పెళ్లికి ఆహ్వానించేందుకు అన్న వద్దకు వెళ్లింది. అప్పుడు కూడా షర్మిల వెంట తల్లి వెళ్లలేదు. ఏపీకి షర్మిల రాకుండా చూడాలని జగన్ తల్లిపై ఒత్తిడి తెచ్చారన్న ప్రచారం జరిగింది. కానీ విజయమ్మ జగన్ ఒత్తిడికి తలొగ్గలేదని తెలిసింది. ఈ నేపథ్యంలో విజయమ్మ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరకపోయినా కూతురుకు మద్దతుగా ఉంటుంది అన్న చర్చ జరుగుతోంది. చూడాలి మరి రాబోయే రోజుల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచి చూడాలి.

## నేడు భారతీయ అధ్యాత్మిక బోధకుడు ఓషో వర్ధంతి

రజినీష్ చంద్రమోహన్ జైన్ 1960లలో ఆచార్య రజినీష్‌గా, 1970–1980లలో భగవాన్ శ్రీ రజినీష్ గా ఆ తరువాత ఓషోగా పిలువబడిన ప్రఖ్యాత భారతీయ ఆధ్యాత్మిక బోధకుడు. ఇండియా, అమెరికా సంయుక్త రాష్ట్రాలతో సహా ఎన్నో దేశాలలో నివసించి ఓషో మూవ్‌మెంట్ అనే ఒక వివాదాస్పదమైన కొత్త ఆధ్యాత్మిక సంఘాన్ని తయారుచేశాడు. ఇతడు మధ్యప్రదేశ్‌లో గల నర్సింగ్‌పూర్ జిల్లాలో ఉన్న కుచ్‌వాడాలో 11.12.1931న జన్మించాడు. 19.1.1990 న మరణించాడు.ఓషో బోధన : జీవితానికి సంబంధించిన గొప్ప విలువలు ఎఱుక, ప్రేమ, ధ్యానం, సంతోషం, ప్రజ్ఞ, ఆనందం అని అతను బోధించాడు. జ్ఞానోదయం (ఎన్‌లైటెన్‌మెంట్) అన్నది ప్రతి ఒక్కరి సహజ స్థితి, కానీ అది తెలుసుకోలేకపోతున్నారు – మనషి ఆలోచనా విధానం ముఖ్య కారణం కాగా, సామాజిక పరిస్థితులు, భయం వంటివి మరి కొన్ని కారణాలు అని అతను అన్నాడు. హిందీ, ఆంగ్లభాషలలో అతను అనర్గళంగా ప్రవచించాడు. బుద్ధుడు, కృష్ణుడు, గురు నానక్, ఏసుక్రీస్తు, సోక్రటీసు, జెన్ గురువులు, గురుజెఫ్, యోగ సంప్రదాయాలు, సూఫీ, హస్సిడిజమ్, తంత్ర వంటి బోధనలు, ఆధ్యాత్మిక సంప్రదాయాలు ఎన్నింటిలోనో అతను ఆరితేరిన దిట్ట. ఏ తత్వమూ సత్యాన్ని పూర్తిగా గ్రహించలేదు అనే నమ్మకాన్ని కలిగి, ఏ "ఆలోచనా పద్ధతి"లో కూడా తనను ఎవరూ నిర్వచించలేరని అతను ప్రకటించాడు. అరవైలలో తరుచుగా శృంగారానికి సంబంధించిన ప్రవచనాలను వెలువరించినందుకు అతను?ని "సెక్స్ గురువు" అని పిలిచేవారు. ఆ ప్రవచనాలన్నింటిని సెక్స్ టు సూపర్ కౌన్సియస్ అనే ఆంగ్ల పుస్తకంగా ప్రచురించారు, ఈ పుస్తకం సంబోగం నుండి సమాధి వరకు అనే పేరుతో తెలుగులో అనువదించబడింది. అతను చెప్పినది, "తంత్ర పద్ధతిలో అనైతికం అనేది లేదు, అంతా నైతికమే" సెక్స్‌ను నైతికంగా అణగద్రొక్కడం లాభ రహితం, సంపూర్ణంగా చైతన్యసహితంగా అనుభవించనప్పుడు దాన్ని దాటి ముందుకు వెళ్ళలేరు అని.ప్రేమ ఓ ప్రదేశం. స్వేచ్ఛగా మనస్ఫూర్తిగా అనుభవించు. జీవితంలో ఏ రహస్యం ఉండదు. దాచిపెట్టడమే ఉంటుంది. సెక్స్ వల్లనే మనం పుడతాము. అన్ కాన్షస్ నుండి సెక్స్ సూపర్ కాన్షస్ కు తీసుకు వెళుతుంది. సెక్స్ తోనే ముక్తి.జీవితం పక్షి.ప్రేమ,స్వేచ్ఛ రెండు రెక్కలు. అందరూ మనల్ని వదిలివేయటం ఒంటరితనం.అందర్నీ మనం వదిలి వేయటం ఏకాంతం"

## ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షులుగా షర్మిల రెడ్డి: చరిత్ర సృష్టించిన షర్మిల రెడ్డి..



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ విజయ దంకా మోగిస్తుందని బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు కమలమ్మ అన్నారు, గురువారం బద్వేల్ లో ఆర్ అండ్ బి బంగ్లాలో పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ పిసిసి అధ్యక్షులుగా షర్మిల రెడ్డి నీ కాంగ్రెస్ అధిష్టానం నియమించడం శుభ పరిణామం అని రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ కి పూర్వవైభవం వస్తుందని ఆమె ఆశభావం వ్యక్తం చేశారు, షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో పథకాలను నియోజకవర్గ రాష్ట్ర ప్రజలకు వద్దకు తీసుకుపోయి కాంగ్రెస్ విజయానికి కృషి చేస్తామని అన్నారు కాంగ్రెస్ పార్టీకి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ చేసిన సేవలు కాంగ్రెస్ విజయానికి ఎంతో ఉపయోగ పడ్డాయని ఇప్పుడు షర్మిల నాయకత్వంలో రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల అక్షితరాజు ,ఇస్మాయిల్ ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి కబడ్డీ పోటీలు ప్రా రంభించిన అమర్లపూడి కీర్తి సౌజన్య



కంచికచర్ల,జనవరి18(ప్రజాపాలనప్రతినిధి):వీరులపాడు మండలంలోని జుజ్జూరు గ్రామంలో ఆడదాం ఆంధ్ర కబడ్డీ పోటీలను గురువారం రోజు వీరులపాడు మండల జడ్పీటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య ప్రారంభించారు.అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని వారి యొక్క గ్రామాలను వారి పేర్లు వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఆటలోని గెలు పోటములు సహజమని ఓడిపోయిన వారు గెలిచిన వారి కంటే తక్కువ ఏం కాదని ఆటలను సాధారణం గా తీసుకొని క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. అదేవిధంగా పోటీలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టి గ్రామస్థాయిలో ఉన్న క్రీడాకారులను వెలికి తీసి వారి యొక్క నైపుణ్యాన్ని తెలుసుకొని వారిని అంచలంచలుగా ఎదిగేందుకు సహాయపడడానికే ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టారని తెలియజేశారు.

## తెలుగు ప్రజల గుండె చప్పుడు ఎన్టీఆర్: సీతారామలక్ష్మి



భీమవరం, జనవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి కార్యక్రమాలను భీమ వరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యం రాజు సుబ్రమణ్యరాజు అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మీ పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సీతారామలక్ష్మి మాట్లాడుతూ ఢిల్లీ పాలకుల చేతిలో బందీగా ఉన్న తెలుగుజాతి ఆత్మగౌరాన్ని పరిరక్షించి తెలుగు ప్రజలు తలెత్తుకుని తిరిగేలా చేసిన మహ నీయుడు ఎన్టీఆర్ మనకు దూరమైనా మన గుండెల్లోనే చిరస్థాయిగా నిలిచి ఉన్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళుగా భావించి రాజకీయపార్టీని స్థాపించిన స్వల్ప వ్యవధిలోనే అధికారంలోకి వచ్చి బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందజేసిన ఘనత అన్న ఎన్టీఆర్ కు చెందుతుందన్నారు. పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమలో విశ్వవిఖ్యాత నటసౌరభౌమగా కీర్తి ప్రతిష్టలు పొందిన ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీని స్థాపించి 9 నెలల్లో అధికారంల్లోకి తీసుకువచ్చి ఢిల్లీ పాలకుల చేతుల నుండి భారతదేశంలోని అన్ని రాష్ట్రాలను విముక్తి కలిగిస్తూ ప్రాంతీయ పార్టీలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన గొప్ప రాజకీయ నాయకుడని ఉన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ ముఖ్య మంత్రిగా పాలనా సంస్కరణ తీసుకువచ్చి రాజకీయాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా చేశారని గుర్తుచేశారు.రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీఆర్ బలహీన వర్గాలకు చెయుతనిచ్చి చట్టసభల్లో పదవులు కల్పించిన మహ నీయుడన్నారు. అనంతరం పేద మహిళలకు పట్టణ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు ఏర్పాటుచేసిన దుప్పట్లను పంపిణీ చేశారు. చేపల బజార్ సెంటర్ వద్ద పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు లంకి శ్రీనివాస్ చిన్ని ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పడమట సోమేశ్వర రావు, నందమూరి అభిమాన సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. టీడీపీ సీనియర్ నాయకులు మద్దుల రాము ఆధ్వర్యంలో వీరమ్మ చెరువు, బివిరాజ్ పార్క్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పేద మహిళలకు వస్త్రాలు పంపిణీ చేశారు. పట్టణంలోని జేపీ రోడ్డులోని ఏఎస్ఎన్ బ్లడ్ బ్యాంకులో జిల్లా బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ చెరుకుపల్లి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక శ్రీనివాస సెంటర్ వద్ద కృష్ణ బలిజ అధికార సమితి రాష్ట్ర సభ్యుడు గంటా త్రిమూర్తులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, పాల్గొన్నారు.

# రాజమండ్రి వైసీపీ నుంచి వివి వినాయక్..?



రాజమండ్రి, జనవరి 18, ప్రజాపాలన ప్రతినిధి :మెగా డైరెక్టర్ వి.వి.వినాయక్ కు రాజమండ్రి ఎంపీ టికెట్ ఖాయం చేసింది వైసీపీ. ప్రకటన మాత్రమే మిగిలి ఉంది. నిజానికి 2014 ఎన్నికల నుండి వినాయక్ ను ఎన్నికల బరిలో దింపే ప్రయత్నం చేస్తూ వస్తోంది వైసీపీ. అయితే ఆయన మాత్రం సున్నితంగానే తిరస్కరిస్తూ వచ్చారు. కానీ ఈసారి మాత్రం రాజమండ్రి ఎంపీ గా పోటీలో నిలపాలని వైసీపీ వినాయక్ పై ఒత్తిడి తెచ్చింది . కానీ ఎన్నికల ఖర్చు దృష్ట్యా ఆయన పోటీ తనవల్ల కాదని చెప్పేసినా వినాయక్ కు సీట్ ఇవ్వండి మిగిలినవి మేము చూసుకుంటాం అంటూ పార్టీ అధ్యక్షుడు జగన్ కు ఇద్దరు నిర్మాతలు హామీ ఇచ్చారని దానితో రాజమండ్రి ఎంపీ టికెట్ ఆయనకే కన్ఫర్మ్ చేశారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.సినీ ఇండస్ట్రీలో హిట్టు ఫ్లాపుల తో సంబంధం లేని స్టార్ డైరెక్టర్ గా వినాయక్ కు పేరుంది. అటు మెగా ఫ్యామిలీ కీ.. ఇటు నందమూరి ఫ్యామిలీకి ముఖ్యంగా జూనియర్ ఎన్టీఆర్‌కు అత్యంత సన్నిహితుడు గా వినాయక్ పేరు చెబుతారు. ఆయనతో ప్రస్తుతం వైసీపీ ఎమ్మెల్యే గా ఉన్న కొడాలి నానీ సాంబ సినిమా తీస్తే టీడీపీ లో గెలిచినా వైసీపీ అనుబంధ సభ్యుడు గా కొన సాగుతున్న వల్లభనేని వంశీ అదుర్స్ సినిమా తీశారు. దర్శకుడు నిర్మాతల సంబంధం కన్నా వీరి మధ్య ఫ్రెండ్స్ అనే బాండింగ్ చాలా ఎక్కువ. దానితో ఎలాగైనా వినాయక్ ను ఎంపీ గా చెయ్యాలనే దాన్ని ఆశయం గా పెట్టుకున్నారు ఈ ఇద్దరు ఫ్రెండ్స్. ఈ వరుస లోనే జగన్ కు వినాయక్ గెలుపు బాధ్యత తమదని చెప్పి సీటు కన్ఫర్మ్ చేయించినట్లు తెలుస్తోంది.ఒకప్పటి పశ్చిమ గోదావరి ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లాకు చెందిన చాగల్లు గ్రామం అసెంబ్లీ పరంగా కొవ్వూరు నియోజక వర్గం లో ఉంది. చాగల్లు కు చెందిన వి.వి.వినాయక్ తండ్రి గండ్రోతు కృష్ణారావు కాపు సామాజిక వర్గానికి చెందిన వారు. కొవ్వూరు ఎస్‌సి నియోజక వర్గం కావడం తో అక్కడ పోటీ చెయ్యడం వీలు కాదు .. కాబట్టి వినాయక్ స్టార్ డైరెక్టర్ అయ్యాక తన తండ్రి నీ చాగల్లు గ్రామ ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా గెలు పొందించారు. ఆయన మృతి చెందాక ఒకానొక దశలో వినాయక్ సోదరుడు గండ్రోతు సురేంద్ర తో తణుకు లేదా తాడేపల్లి గూడెం నుండి పోటీ చేస్తారని 2019 ఎన్నికల సమయం లో ఊహాగానాలు చాలా బలంగా వినిపించాయి. వినాయక్ ను టీడీపీ లోకి ఆహ్వానించే ప్రయత్నాలు కూడా గట్టిగానే సాగాయి. 2019 ఎన్నికల్లో రాజమండ్రి వైసీపీ తరపున రాజమండ్రి ఎంపీ గా పోటీ చేసిన భరత్ రామ్ తండ్రి కూడా వినాయక్ ఇంటికి వెళ్ళి మరీ ఆ ఫ్యామిలీ మద్దతు పొందారు. ఇప్పుడు వినాయక్ నే స్వయంగా పోటీలోకి దించుతుండడం తో భరత్ కు రాజమండ్రి అసెంబ్లీ కేటాయించారు. వినాయక్ కంటే ముందు నుండీ ఆయన తండ్రి కృష్ణారావుకు రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో మంచి పలుకుబడి ఉంది. దానితో ఆయన గెలుపు ఈజీ నే అనీ..మిగిలిన వ్యవహారాలు మేము చూసుకుంటాం అని నాని..వంశీలు జగన్ కు చెప్పడం తో రాజమండ్రి సీటు వినాయక్ కే కేటాయిస్తున్నారు సీఎం జగన్ అని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి..ఎక్కడ షూటింగ్ లో ఉన్నా సంక్రాంతి కి స్వగ్రామం చాగల్లు వచ్చే వినాయక్ ఈ సారి మాత్రం కేరళ వెళ్లినట్టు తెలుస్తోంది. కొంత కాలంగా సినీ దర్శకత్వానికి దూరం గా ఉంటున్న ఆయన రాజకీయ రంగప్రవేశానికి ముందు కొన్ని ప్రత్యేక పూజల కోసం కేరళ లోని దేవాలయాలకు వెళ్లినట్టు ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

# ఓసీ రాగంలో వైసీపీ...

విజయవాడ, జనవరి 18,ప్రజాపాలన ప్రతినిధి :విజయవాడ ఎంపీ అభ్యర్థిగా కేశినేని నానిని గత వారం వైఎస్సార్సీపీ ప్రకటించింది. వైసీపీ తరపున 2014లో పారిశ్రామికవేత్త కోనేరు రాజేంద్రప్రసాద్, 2019లో సినీ నిర్మాత పొట్లూరి వర ప్రసాద్ పోటీ చేశారు.



రెండు సార్లు స్వల్ప మెజార్టీతో టీడీపీ అభ్యర్థి కేశినేని నాని గెలుపొందారు. 2014లో 74వేల ఓట్లతో గెలిచిన నాని 19లో 8726ఓట్ల ఆధిక్యత సాధించారు.కేశినేని నాని కంటే ముందు విజయవాడ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ తరపున లగడపాటి రాజగోపాల్ గెలిచారు. 2004,2009 ఎన్నికల్లో రాజగోపాల్ ఎంపీగా పనిచేశారు. 1999లో టీడీపీ తరపున గద్దె రామ్మోహన్ గెలిచారు. అంతకు ముందు 1996,1998లో కాంగ్రెస్ తరపున పర్వతనేని ఉపేంద్ర ఎంపీగా గెలిచారు.1991లో వడ్డే శోభనాద్రీశ్వరరరావు, 1989లో చెన్నుపాటి విద్య, 1984లో వడ్డేశోభనాద్రీశ్వరరావు, 1980లో చెన్నుపాటి విద్య విజయవాడ ఎంపీలుగా గెలిచారు. 1980 నుంచి విజయవాడలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు మాత్రమే గెలుపొందుతూ వస్తున్నారు.రాజకీయ పార్టీలు ఏవైనా విజయవాడలో పోటీ చేసే అభ్యర్థి మాత్రం కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారినే బరిలోకి దింపాలనే ఆనవాయితీని కొనసాగిస్తున్నాయి. ఎన్నికల్లో గెలిచే పార్టీ మారినా వాటి తరపున పోటీ చేసే అభ్యర్థి సామాజిక వర్గంలో మాత్రం మార్పు ఉండట్లేదు.43ఏళ్లుగా ఒకే సామాజిక వర్గానికి విజయవాడ పార్లమెంటు స్థానాన్ని కేటాయించడంపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో బలమైన సామాజిక, ఆర్థిక నేపథ్యం ఉండటంతో పాటు గ్రామాల్లో తిరుగులేని పట్టుండటంతో పార్లమెంటుకు వెళ్లే అభ్యర్థిగా ఒకే కులానికి ప్రాధాన్యత దక్కుతోంది.కృష్ణా, గుంటూరు రాజకీయాల్లో రిజర్వేషన్ లేకున్నా, అప్రకటితంగా కొనసాగుతున్న రాజకీయ పరంపరకు వైసీపీ ముగింపు పలుకుతుందని ఆ పార్టీ కొంత కాలంగా ప్రచారం చేస్తోంది. 2024 ఎన్నికల్లో విజయవాడ ఎంపీ అభ్యర్థిగా బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థుల్ని ఎంపిక చేస్తారని ఇన్నాళు చెబుతూ వచ్చారు. గత కొద్ది రోజులుగా టీడీపీలో నెలకొన్న రాజకీయ విభేదాల నేపథ్యంలో కేశినేని నాని ఆ పార్టీని వీడటం ఆ వెంటనే వైసీపీలో చేరిపోవడం చకచకా జరిగి పోయాయి.ఇన్నాళ్లు బీసీ, ఎస్సీ అని ప్రచారం చేసి ఇప్పుడు మళ్లీ కమ్మ సామాజిక వర్గానికి విజయవాడ పార్లమెంటు స్థానాన్ని కట్టబెట్టడంపై స్థానికులు పెదవి విరుస్తున్నారు. ఇన్నాళ్లు టీడీపీలో ఉండగా కేశినేని నానిని రాజకీయ ప్రత్యర్థిగా భావించి పోరాడితే, ఇప్పుడు అదే వ్యక్తి పార్టీ మారగానే ఎలా నెత్తిన పెట్టుకోవాలనే సందేహం వైసీపీ క్యాడర్‌లో ఉంది.కేశినేని నానికి వైసీపీ ఎంపీ అభ్యర్థిత్వం ఖరారైన నేపథ్యంలో విజయవాడ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో మిగిలిన సామాజిక వర్గాలకు అనివార్యంగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థుల్ని మాత్రమే ఎన్నికల్లో గెలిపించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఈ సారి ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి తీర్పునిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

